

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 143 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 9 జనవరి 2025 | వెల : 4/-

# హరీష్ రావుకు పార్టీ బాధ్యతలు



- ఏసీబీ అరెస్ట్ చేస్తే బయటకు బెయిల్ పై వచ్చేందుకు ఎంత సమయం పడుతుందో కూడా తెలియదు.
- కేటీఆర్ అరెస్ట్ తర్వాత ఎవరి నాయకత్వంలో పార్టీ పనిచేయాలన్న దానిపై కూడా సమాలోచనలు
- అయితే కొందరు ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత పేరు చెప్పారని తెలిసింది
- అయితే కేసీఆర్ ఇందుకు అంగీకరించలేదని అంటున్నారు.

హైదరాబాద్

ఫార్ములా ఈ కారు రేసు కేసులో ఒక స్పష్టత అయితే వచ్చింది. ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ అరెస్ట్ ఖాయమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఏసీబీ అరెస్ట్ చేస్తే బయటకు బెయిల్ పై వచ్చేందుకు ఎంత సమయం పడుతుందో కూడా తెలియదు. దీంతో న్యాయనిపుణులతో న్యాయపరమైన అంశాలు మాత్రమే చర్చించిన కేటీఆర్ పార్టీ కార్యక్రమాలను ఎవరు తీసుకెళతారన్న దానిపై కూడా గులాబీ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. నందినగర్ లోని కేటీఆర్ నివాసం నుంచే ఎర్రవెల్లి ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ తో కూడా ఈ విషయాలను చర్చించినట్లు తెలిసింది. కేటీఆర్ అరెస్ట్ తర్వాత ఎవరి నాయకత్వంలో పార్టీ పనిచేయాలన్న దానిపై కూడా సమాలోచనలు జరిపారు. అయితే కొందరు ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత పేరు చెప్పారని తెలిసింది. అయితే కేసీఆర్ ఇందుకు అంగీకరించలేదని అంటున్నారు. కవితకు పార్టీ పగ్గాలు తాత్కాలికంగానైనా అప్పగించేందుకు కేసీఆర్ సుముఖత వ్యక్తం చేయలేదని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. - మిగతా3లో



# ఓ వైపు చలి... మరో వైపు వైరస్

- రోజురోజురోకూ కనిష్ట ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి
- మరోవైపు హెచ్ఎంపీవీ వైరస్ భయపెడుతుంది.
- చలి తీవ్రత పెరగడంతో ప్రజలు వణికిపోతున్నారు
- సాయంత్రం ఐదు గంటల నుంచి ఉదయం పది గంటల వరకూ చలి తీవ్రత అస్సలు తగ్గడం లేదు

హైదరాబాద్

రెండు తెలుగు రాష్ట్రాల్లో చలిగాలుల తీవ్రత తగ్గలేదు. రోజురోజురోకూ కనిష్ట ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి.మరోవైపు హెచ్ఎంపీవీ వైరస్ భయపెడుతుంది. చలికాలంలో వైరస్ వ్యాప్తి చెందుతుందన్న భయంతో ఈ చలి ఎప్పుడు తగ్గుతుందా? అని అందరూ వెయిట్ చేస్తుంటారు. చలి తీవ్రత పెరగడంతో ప్రజలు - మిగతా3లో

## స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని అనుమతి ఇచ్చారు

- ఇస్రో చాలా విజయవంతమైన దశలో ఉన్నది
- ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తల నాయకత్వంలో సంస్థ కీర్తిగాంచింది
- ఇస్రో చాలా గొప్ప సంస్థ
- గతంలో అనేక మంది గొప్ప నేతలు దీన్ని నడిపించారు
- ఇస్రో చాలా కీలకమైన మిషన్లను చేపడుతున్నది





# మందు బాబులకు షాక్


- తెలంగాణకు కింగ్ ఫిషర్ బీర్ల సరఫరా నిలిపివేత
- టీజీబీసీఎల్ బీర్ల ప్రాథమిక ధరను 2019 నుంచి ఇప్పటి వరకు సవరించలేదని.
- తెలంగాణ ప్రభుత్వం బీర్ల ధరలను పెంచింది కానీ.. తయారీదారులకు చెల్లించే బేస్ ధరను పెంచకపోవడంతో భారీ నష్టాలు వస్తున్నాయి




# హైకోర్టులో కేటీఆర్‌కు చుక్కెదురు

- విచారణ సమయంలో కేటీఆర్‌తో లాయర్ కలిసి కూర్చునే అవకాశం లేదని
- సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు హైకోర్టు అనుమతి
- గురువారం ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు

# తెలుగు రాష్ట్రాల్లో ఎవరు బెటర్?



ఎన్నికల సమయంలో అన్నిరాజకీయ పార్టీలు అలివి కాని హామీలు ఇస్తాయి. ఆ హామీలను విని ప్రజలు పట్టం కడతారు. తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల అమలు విషయంలో అధికార పార్టీ గత ప్రభుత్వం పై నెపం నెట్టే ప్రయత్నం చేస్తుంది. అది ఆంధ్రప్రదేశ్ అయినా.. తెలంగాణ అయినా ఒక్కటే. గత ప్రభుత్వాలు చేసినఅప్పుల కారణంగా తాము సంక్షేమ పథకాలను అమలు చేయలేకపోతున్నామని అక్కడ చంద్రబాబు, ఇక్కడ రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్నారు. ప్రజలకు అవన్నీ అనవసరం. ఎన్నికలకు ముందు అప్పుల గురించి ముందే తెలిసినా ఎన్నికల ప్రచారంలో మాత్రం హామీలు ఇచ్చి ఇప్పుడు కోత పెట్టడం పై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.





## హెచ్ఎంపీవీ వైరస్

- రైల్వేస్టేషన్లు, ఎయిర్‌పోర్టుల స్క్రీనింగ్..!
- కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం
- దేశంలో హెచ్ఎంపీవీ ఇన్ఫెక్షన్ పెరుగుదల నేపథ్యంలో సివిల్ సర్జన్లందరికీ ఒక సలహా జారీ
- హెచ్ఎంపీవీ ముప్పు నేపథ్యంలో ప్రభుత్వాలు నిఘాను పెంచాయి.


# స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని అనుమతి ఇచ్చారు

**తిరువనంతపురం:** ప్రముఖ రాకెట్ శాస్త్రవేత్త వీ నారాయణన్‌ను ఇస్రో చీఫ్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఇస్రో చాలా విజయవంతమైన దశలో ఉన్నదని, చంద్రయాన్-4తో పాటు గగన్‌యాన్ మిషన్లు తమ ముందు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇస్రో చైర్మెన్‌తో పాటు అంతరిక్ష శాఖ కార్యదర్శిగా నియమితుడైన సందర్భంగా వీ నారాయణన్ సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తల నాయకత్వంలో సంస్థ కీర్తిగాంచిందని, అలాంటి సంస్థలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇస్రో చాలా గొప్ప సంస్థ అని, గతంలో అనేక మంది గొప్ప నేతలు దీన్ని నడిపించారని, ఈ సంస్థలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.
ఓ ప్రశ్నకు బదులిస్తూ.. తన నియామకం గురించి తొలుత ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చినట్లు వీ నారాయణన్ చెప్పారు. ప్రధానియే అన్నీ డిసైడ్ చేస్తున్నారని, పీఎంవో తనను కాంటాక్ట్ అయ్యిందని, ప్రస్తుతం ఇస్రో చైర్మెన్ ఎస్ సోమనాథ్ కూడా తనకు ఫోన్ కాల్ చేశారని, కొత్త అపాయింట్మెంట్ గురించి చెప్పినట్లు ఆయన వెల్లడించారు. త్వరలో చేపట్టబోయే ఇస్రో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ..



ఇస్రో చాలా కీలకమైన మిషన్లను చేపడుతున్నదని, ప్రస్తుతం ఇస్రో విజయవంతమైన దశలో వెళ్తోందన్నారు. చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి వివరిస్తూ.. స్పేడెక్స్ మిషన్‌ను డిసెంబర్ 30వ తేదీన చేపట్టామని, జనవరి 9వ తేదీన స్పేడెక్స్ శాటిలైట్ల డాకింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. గగన్‌యాన్ కూడా ఇస్రో ముందున్న అతిపెద్ద ప్రోగ్రామ్ అని పేర్కొన్నారు. క్రూ లేకుండా మాడ్యూల్‌ను ప్రయోగించే దాని కోసం ఇస్రోలో పనులు జరుగుతున్నాయన్నారు. జీఎస్ఎల్వీ ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ శాటిలైట్ను పంపేందుకు శ్రీహరికోటలో వర్క్ జరుగుతోందన్నారు. ఇస్రో మాక్ 3 వెహికిల్ ద్వారా అమెరికాకు చెందిన కమర్షియల్ శాటిలైట్‌ను కూడా ప్రయోగించనున్నారు. గగన్‌యాన్ రాకెట్ అసెంబ్లింగ్‌కు చెందిన పనులు కూడా శ్రీహరికోట్లో ప్రోగ్రెస్ అవుతున్నాయి. చంద్రయాన్3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. చంద్రయాన్ 4 ద్వారా ఆ ప్రదేశంలో చంద్రుడిపై ల్యాండ్ అయి, శ్యాంపిళ్లు సేకరించిన తర్వాత మళ్లీ తిరిగి వచ్చే రీతిలో పనులు జరుగుతున్నాయన్నారు. భారత స్పేస్ స్టేషన్‌ని సెటప్ చేసేందుకు ప్లాన్ జరుగుతోందన్నారు. స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని మోదీ అనుమతి కూడా తమకు దక్కిందన్నారు. స్పేస్ స్టేషన్‌కు అయిదు మాడ్యూళ్లు ఉంటాయని, 2028లో స్పేస్ స్టేషన్‌కు తొలి మాడ్యూల్‌ను లాంచ్ చేసే రీతిలో అనుమతి దక్కిందన్నారు.

## హెచ్ఎంపీవీ వైరస్




దేశంలో హెచ్ఎంపీవీ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు వైరస్ ఏడుగురికి పాజిటివ్‌గా తేలింది. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాల వద్ద పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేసింది. దేశంలో హెచ్ఎంపీవీ ఇన్ఫెక్షన్ పెరుగుదల నేపథ్యంలో సివిల్ సర్జన్లందరికీ ఒక సలహా జారీ చేసినట్లు హర్యానా ఆరోగ్య మంత్రి ఆర్టీ సింగ్‌రావు తెలిపారు. హర్యానాలో ఇప్పటివరకు ఒక్క హెచ్ఎంపీవీ కేసు రికార్డవలేదని.. అయితే, ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. హెచ్ఎంపీవీ ముప్పు నేపథ్యంలో ప్రభుత్వాలు నిఘాను పెంచాయి. రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలతో పాటు రద్దీగా ఉండే ప్రాంతాల్లో స్క్రీన్ చేస్తున్నారు. దగ్గు, జలుబుతో ఆసుపత్రులకు వచ్చే రోగులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. వాటిని స్క్రీన్ చేయడంతో పాటు పలు రాష్ట్రాల్లో రోగులను ఉంచేందుకు ఐసోలేషన్ వార్డులను సైతం సిద్ధం చేస్తున్నారు. హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ శ్వాసకోశ వ్యవస్థలో సమస్యలను కలిగిస్తుంది. రోగనిరోధక వ్యవస్థ బలంగా లేని వ్యక్తులకు ప్రమాదకరం. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల్లో ఎక్కువగా వ్యాప్తి చెందేందుకు అవకాశం ఉంది.

# కనిష్టానికి వృద్ధిరేటు

**ముంబై :** భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది.. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది.. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో ముందంజలోనే ఉంది.. ఈ క్రమంలో ఎఫ్ వై25లో భారతదేశ జీడీపీ వృద్ధి 4 సంవత్సరాల కనిష్ట స్థాయి 6.4%కి చేరుకోవచ్చని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. మొదటి ముందస్తు అంచనాల ప్రకారం.. మందగమనం, ఆర్థిక కార్యకలాపాల గురించి హైలైట్ చేస్తుంది.. భారత ఆర్థిక వ్యవస్థ నాలుగేళ్లలో అత్యంత నెమ్మదిగా వృద్ధి చెందగలదని సూచిస్తుంది. నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ విడుదల చేసిన మొదటి ముందస్తు అంచనాల ప్రకారం.. భారతదేశ ఉఆఖ వృద్ధి ఎఫ్ వై24లో 8.2% నుంచి ఎఫ్ వై25లో 6.4%కి తగ్గుతుందని అంచనా వేసింది..మొదటి ముందస్తు అంచనాల మందగమనం ఆర్థిక కార్యకలాపాల మరింత పతనాన్ని హైలైట్ చేస్తుంది.. ఆర్థిక వ్యవస్థ గత నాలుగు సంవత్సరాలతో పోలిస్తే అత్యంత నెమ్మదిగా వృద్ధి చెందగలదని సూచిస్తుంది."ఎఫ్ వై 2023-24 కోసం జీడీపీ తాత్కాలిక అంచనా లో 8.2% వృద్ధి రేటుతో పోలిస్తే ఎఫ్ వై 2024-25లో వాస్తవ జీడీపీ 6.4% పెరుగుతుందని అంచనా వేసింది.. నామమాత్ర జీడీపీ 9.7% వృద్ధి రేటును సాధించింది. ఎఫ్ వై 2024-25 ఈజలో 9.6% వృద్ధి రేటు కంటే ఎక్కువ 2023-24" అని ఔూా డేటా పేర్కొంది.మార్చి 2025తో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి



ఇటీవలి రిజర్వ్ బ్యాంక్ అంచనా 6.6% కంటే ఈ అంచనా తక్కువగా ఉంది.. ముందస్తు అంచనా, బడ్జెట్ లెక్కల్లో కీలక పాత్ర పోషిస్తుంది.. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన 5.4% జీడీపీ వృద్ధికి షాక్ ఇచ్చింది. ఈ ఆశ్చర్యకరమైన సంఖ్య ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి దాని వృద్ధి అంచనాను మునుపటి 7.2% నుంచి.. 6.6%కి తగ్గిస్తూ భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రకటన విడుదల చేసింది..స్థిర ధరల వద్ద వాస్తవ జిడిపి ఎఫ్ వై24లో రూ.173.82 లక్షల కోట్ల నుంచి ఎఫ్‌వై25లో రూ.184.88 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనా. ప్రస్తుత ధరల ప్రకారం నామమాత్రపు ఉఆఖ గత ఏడాది రూ.295.36 లక్షల కోట్లతో పోలిస్తే 9.7% వృద్ధి చెంది రూ.324.11 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా.రియల్ గ్రాస్ వాల్యూ యాడెడ్ (ఉఎం) 6.4% వద్ద పెరుగుతుందని అంచనా వేయగా.. ఇది ఎఫ్ వై 24లో 7.2% నుంచి క్షీణత ఉండవచ్చు..మందగమనం ఉన్నప్పటికీ, కీలక రంగాలు ఆశాజనకంగా ఉన్నాయి. వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలు ఎఫ్ వై 24లో 1.4% నుంచి 3.8% పెరుగుతాయని అంచనా వేశారు.. నిర్మాణ రంగం 8.6%, ఆర్థిక, రియల్ ఎస్టేట్, వృత్తిపరమైన సేవలు 7.3% వృద్ధి చెందుతుందని అంచనా వేశారు.గృహ వ్యయానికి కీలక సూచిక అయిన ప్రైవేట్ తుది వినియోగ వ్యయం (ఖఈఅఇ) ఎఫ్ వై 24లో 4.0%తో పోలిస్తే ఎఫ్ వై 25లో 7.3% పెరుగుతుందని అంచనా వేశారు. ఇంతలో, ప్రభుత్వ తుది వినియోగ వ్యయం (ఉఈఅఇ) గత ఆర్థిక సంవత్సరం 2.5% నుంచి 4.1% వృద్ధి రేటుతో పుంజుకోవచ్చని అంచనా వేశారు. వృద్ధి క్షీణించినప్పటికీ, కొన్ని రంగాలు స్థితిస్థాపకంగా ఉండే అవకాశం ఉందని ఈ అంచనాలు పేర్కొంటున్నాయి.. మొత్తం వృద్ధి మందగించినప్పటికీ ఆర్థిక కార్యకలాపాలు కొనసాగుతాయని ఈ డేటా చెబుతోంది.

## 'ఆప్'కు మమత మద్దతు.. కృతజ్ఞతలు చెప్పిన కేజ్రీ



**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ కి మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ మద్దతు తెలిపింది. ఇప్పటికే ఆప్‌కు మద్దతిస్తున్నట్టు సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ప్రకటించిన నేపథ్యంలో టీఎంసీ మద్దతు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. దీనిపై సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మమతాబెనర్జీకి కేజ్రీవాల్ కృతజ్ఞతలు తెలిపారు. "ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌కు మద్దతిస్తున్నట్టు టీఎంసీ ప్రకటించింది. మమతా దీదీకి వ్యక్తిగతంగా నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. థాంక్యూ దీదీ.. మేము బాగున్నప్పుడు, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడూ కూడా మీరు మా వెన్నంటే ఉండి ఆశీర్వదిస్తున్నారు" అని కేజ్రీవాల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఆయన ట్వీట్‌కు టీఎంసీ ఎంపీ డెరిక్ ఒబ్రెయిన్ వెంటనే 'ఎక్స్'లో స్పందించారు. మేము మీకు బాసటగా ఉంటామంటూ ఆ ట్వీట్‌లో ఒబ్రెయిన్ హామీ ఇచ్చారు. గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో ఆప్ పొత్తుపెట్టుకున్నప్పటికీ ఆ తర్వాత జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగా పోటీ చేసింది. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తున్నట్టు ఆప్ మొదట్లోనే ప్రకటించింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

## మహిళల శరీరంపై కామెంట్ చేసినా.. లైంగిక వేధింపే అవుతుంది: కేరళ హైకోర్టు




**కొచ్చి:** మహిళల శరీరం నిర్మాణంపై ఎటువంటి వ్యాఖ్యలు చేసినా.. అది లైంగిక వేధింపు అవుతుందని కేరళ హైకోర్టు పేర్కొన్నది. జస్టిస్ ఏ బదరుద్దీన్ ఈ తీర్పును ఇచ్చారు. కేరళ విద్యుత్తు శాఖకు చెందిన ఓ మహిళా ఉద్యోగినిపై మరో ఉద్యోగి కామెంట్ చేశారు. దీంతో ఆమె లైంగిక వేధింపుల కేసు నమోదు చేసింది. ఆ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆ ఉద్యోగి కోర్టును ఆశ్రయించాడు. 2013 నుంచి ఆ ఉద్యోగి చాలా అసభ్యకరమైన భాషను వాడారని, 2017లో అభ్యంతరకరమైన మెసేజ్‌లు, వాయిస్ కాల్స్ చేసేవాడని ఆమె ఆరోపించింది. విద్యుత్తు శాఖకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. మహిళా ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఐపీసీలోని సెక్షన్ 354ఏ(లైంగిక వేధింపులు), 509(మహిళను కించపరచడం), సెక్షన్120(ఓ) కింద కేసు బుక్ చేశారు. కేరళ పోలీసు చట్టంలోని సెక్షన్ 120(ఓ) కింద కూడా ఆ ఉద్యోగి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కోర్టు పేర్కొన్నది. అయితే కేవలం శరీర శౌష్టవం బాగుందని కామెంట్ చేసినంత మాత్రానా.. తనపై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారని, ఆకేసును కొట్టివేయాలని విద్యుత్తు శాఖ ఉద్యోగి కోర్టును ఆశ్రయించారు. కాల్స్, మెసేజ్‌లతో నిందిత వ్యక్తి లైంగిక వేధింపుల కామెంట్స్ చేసినట్లు మహిళా ఉద్యోగి ఆరోపించింది. అయితే ఐపీసీలోని సెక్షన్ 354ఏ, 509తో పాటు సెక్షన్ 120 కేరళ పోలీసు చట్టం ప్రకారం నిందితుడిపై తగిన ఆధారాలు ఉన్నట్లు హైకోర్టు తెలిపింది.

## రూ.25 లక్షల ఆరోగ్య బీమా.. కాంగ్రెస్ మరో స్కీమ్




**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించడంతో ప్రధాన పార్టీలన్నీ హామీలతో దూసుకు వెళ్తున్నాయి. ప్రధానంగా మహిళలకు ఆర్థిక సహాయం, వృద్ధులకు ఉచిత ఆరోగ్యం స్కీమ్‌లతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ 'జీవన్ రక్షా యోజన' స్కీమ్‌ను బుధవారంనాడు ప్రారంభించింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తే ఈ పథకం కింద రూ.25 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ ప్రజలకు ఇచ్చిన రెండో వాగ్దానమిది. జనవరి 6న 'ప్యారీ దీదీ యోజన'ను ఆ పార్టీ ప్రారంభించింది. ఈ పథకం కింద ఢిల్లీలోని మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది. తాజాగా రెండో స్కీను ప్రకటిస్తూ, అధికారంలోకి రాగానే రెండు పథకాలను అమలు చేస్తామని తెలిపింది.

రూ.25 లక్షల ఆరోగ్య బీమా

జీవన్ రక్షా యోజన పథకాన్ని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ప్రారంభిస్తూ, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఈ పథకాన్ని చేర్చాలని పార్టీ నిర్ణయించిందని అన్నారు. ఈ పథకం కింద రూ.25 లక్షల వరకూ ఆరోగ్య బీమా కల్పిస్తామని, రాజస్థాన్‌లోనూ ఇదే తరహా పథకాన్ని తాము ప్రారంభించామని చెప్పారు. ఈ పథకం కింద ప్రజలందరికీ రూ.25 లక్షల వరకూ ఉచిత ఆరోగ్య చికిత్స అందిస్తామని, దీనికి ఎలాంటి షరతులు, ఆంక్షలు ఉండవని చెప్పారు. రాజస్థాన్‌లోని 'చిరంజీవి యోజన' తరహాలో రూపొందించిన పథకం ఇదని, రాజస్థాన్‌లో ఆరోగ్య హక్కు చట్టం తెచ్చామని తెలిపారు. ఇదొక విప్లవాత్మక పథకమని అన్నారు. జీవన్ రక్షా యోచన పథకాన్ని ఇక్కడ కూడా ప్రారంభించేందుకు తనను పిలవడం సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీలో ఇదొక 'గేమ్ ఛేంజర్' స్కీమ్ అని, ప్రజల వద్దకు ఈ పథకాన్ని అందరూ తీసుకెళ్లాలని కోరారు.

అసెంబ్లీ ఎన్నికలు 2025

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలను జనవరి 7న ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో తక్షణం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 5న పోలింగ్, ఫిబ్రవరి 8న కౌంటింగ్ ఉంటుంది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 70 అసెంబ్లీ స్థానాలకు 62 సీట్లను ఆప్ గెలుచుకోగా, బీజేపీ 8 సీట్లు దక్కించుకుంది. ఆప్‌కు 53.57 శాతం ఓట్లు పోలవ్వగా, బీజేపీ 38.51 శాతం ఓట్లు కైవసం చేసుకుంది.

## రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాద భీమా



రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యం అందేలా చూడడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం త్వరలోనే కొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకురాబోతోంది. ఈ పథకం కింద రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యాన్ని పొందవచ్చని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. మార్చి నాటికి దేశవ్యాప్తంగా ఈ పథకం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదం జరిగిన 7 రోజుల దాకా రూ.1.5 లక్షల వరకు వైద్యాన్ని పొందే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. అన్ని రకాల రోడ్లపై మోటారు వాహనాల కారణంగా జరిగే ప్రమాదాలకు ఇది వర్తిస్తుందని గడ్కరీ వివరించారు. రోడ్డు ప్రమాదం తర్వాత బాధితులకు అత్యంత కీలకమైన 'గోల్డెన్ అవర్' సమయంలో వైద్య సహాయాన్ని అందించడమే ఈ పథకం లక్ష్యమని గడ్కరీ తెలిపారు. నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్‌హెచ్ఏ) ఈ స్కీమ్‌ను అమలు చేస్తుందని తెలిపారు. పోలీసులు, హాస్పిటల్స్, ప్రభుత్వ వైద్య సంస్థల సహకారం తీసుకోనున్నట్టు గడ్కరీ వెల్లడించారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ, ఈ-డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్ (ఈఏడీఆర్) అప్లికేషన్, ఎన్‌హెచ్ఏ ట్రాన్సాక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఈ మూడింటితో అనుసంధానించిన ఐటీ ప్లాట్‌ఫామ్ ద్వారా ఈ పథకం కార్యకలాపాలు నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ పథకం పైలట్ ప్రాజెక్టు 2024 మార్చి 14న చండీగఢ్‌లో ప్రారంభమైందని, ఆ తర్వాత ఆరు ఇతర రాష్ట్రాలకు విస్తరించామని గడ్కరీ వెల్లడించారు. దేశంలో ఏకంగా 22 లక్షల మంది డ్రైవర్ల కొరత ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ఆ పేరుకు కళంకం తేవడం నాకు ఇష్టం లేదు : తమిళనాడు సీఎం


అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అసెంబ్లీ వేదికగా స్పందించారు. ఈ అంశాన్ని అడ్డంపెట్టుకుని కొందరు సభ్యులు మాటిమాటికి అన్నా యూనివర్సిటీ పేరు ప్రస్తావించడాన్ని ఆయన తప్పుపట్టారు. యూనివర్సిటీలో విద్యార్థినిపై జరిగిన దారుణం ఎవరికీ ఆమోదయోగ్యం కాదని, అది దారుణమని వ్యాఖ్యానించారు. 'సభలో చాలామంది సభ్యులు ఒక యూనివర్సిటీ పేరును ప్రస్తావిస్తూ మాట్లాడుతున్నారు. కానీ నేను ఆ యూనివర్సిటీ పేరును ప్రస్తావించదల్చుకోలేదు. నేను ఆ పేరుకు కళంకం తేవాలనుకోవడం లేదు. ఎందుకంటే ఈ సభలో ఉన్నవారిలో చాలామందిని తయారు చేసింది ఆయనే. ఆ భావోద్వేగంతో నేను ఆ పేరును పక్కన పెడుతున్నా. చెన్నైలో విద్యార్థినిపై జరిగిన ఘటనను ఎవరూ ఆమోదించరు. విద్యార్థినిపై లైంగిక దాడి కరమైన చర్య' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. 'సభలోని సభ్యులంతా లైంగిక దాడి ఘటనపై మాట్లాడారు. ఒక్కరు తప్ప మిగతా అందరూ నిజమైన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని చెడుగా చూపించడమే ఆ ఒక్క సభ్యుడి పని. కానీ నేను ఒక్కటే చెబుతున్నా. మా ప్రభుత్వం బాధితురాలికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటుంది. నేరం జరిగిన తర్వాత నిందితుడిని అరెస్ట్ చేయకపోయినా, అతడిని కాపాడే ప్రయత్నాలు జరిగినా ప్రభుత్వాన్ని నిందించవచ్చు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసినా, వేగంగా విచారణ చేయిస్తున్నా ప్రభుత్వాన్ని నిందించడమనేది రాజకీయ ప్రయోజనాల కోసమే' అని స్టాలిన్ ఆరోపించారు.




అన్నా యూనివర్సిటీలో ఇటీవల 19 ఏళ్ల విద్యార్థినిపై గణశేఖరన్ అనే వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు క్యాంపస్ భవనం వెనుకాల తన స్నేహితుడితో మాట్లాడుతుండగా నిందితుడు చూశాడు. ఆమె స్నేహితుడిని బెదిరించి వెళ్లగొట్టి ఆమెపై లైంగిక దాడి చేశాడు. ఘటనపై విద్యార్థిని తన స్నేహితునితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటికి వచ్చింది. ఈ ఘటన తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

# తెలుగు రాష్ట్రాల్లో చర్చ ఎవరు బెటర్?

**హైదరాబాద్ :** ఎన్నికల సమయంలో అన్నిరాజకీయ పార్టీలు అలివి కాని హామీలు ఇస్తాయి. ఆ హామీలను విని ప్రజలు పట్టం కడతారు. తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల అమలు విషయంలో అధికార పార్టీ గత ప్రభుత్వం పై నెపం నెట్టే ప్రయత్నం చేస్తుంది. అది ఆంధ్రప్రదేశ్ అయినా.. తెలంగాణ అయినా ఒక్కటే. గత ప్రభుత్వాలు చేసినఅప్పుల కారణంగా తాము సంక్షేమ పథకాలను అమలు చేయలేకపోతున్నామని అక్కడ చంద్రబాబు, ఇక్కడ రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్నారు. ప్రజలకు అవన్నీ అనవసరం. ఎన్నికలకు ముందు అప్పుల గురించి ముందే తెలిసినా ఎన్నికల ప్రచారంలో మాత్రం హామీలు ఇచ్చి ఇప్పుడు కోత పెట్టడం పై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వస్తే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి ఇరవై వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పది వేల రూపాయలతో కలిపి తాము పది వేలు కలిపి అన్నదాత సుఖీభవ పథకం కింద త్వరలోనే రైతులకు సాయం అందిస్తామని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వం కూడా అదే మాదిరి నాడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కలిపి రాష్ట్ర నిధులను చేర్చిరైతులు సాయం అందచేసింది. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే తరహాలో రైతు లకు పెట్టుబడి సాయాన్ని పదివేలు కేంద్రం ఇస్తే పది వేలు



ప్రభుత్వం ఇస్తామని ప్రకటించడం ఎంతవరకూ సబబని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడే పదివేల రూపాయలు కోత పెట్టారని రైతులు అంటున్నారు.నాడు వైసీపీ ప్రభుత్వం కూడా అప్పట్లో ఆరువేలు కేంద్ర ప్రభుత్వ నిధులు, రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు వేల రూపాయలను కలిపి పన్నెండు వేల రూపాయలను రైతులకు చెల్లించేది. కానీ చంద్రబాబు ఇరవై వేల రూపాయలు సాయం చేస్తామని ప్రకటించడంతో గత ఎన్నికల్లో రైతులందరూ కూటమి ప్రభుత్వం వైపు మొగ్గు చూపారు. దీంతో అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం చంద్రబాబు తమ ప్రభుత్వం నుంచి పదివేల రూపాయలను మాత్రమే రైతులకు ఇవ్వడమేంటన్న ప్రశ్నఎదురవుతుంది. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఒక్కసారిగా పదివేల రూపాయలకు పెంచింది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం పెంచకపోతే చంద్రబాబు ఇచ్చేవారు కాదా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. అయితే తమది కూటమి ప్రభుత్వం కాబట్టి రెండు పార్టీలూ కూటమిలో ఉన్నాయి కాబట్టి తాము కలసి సాయం అందచేస్తామని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు.మరొక వైపు తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి రైతులకు పన్నెండు వేల రూపాయలు ప్రకటించారు. కేవలం రైతులకు మాత్రమే కాదు వ్యవసాయకూలీలకు కూడా సాయం అందచేస్తామని ప్రకటించారు. తెలంగాణలో రైతులకు అదనంగా రెండు వేల రూపాయలు అందుతున్నాయి. తెలంగాణలోని రైతులకు కూడా కేంద్ర ప్రభుత్వం పది వేల రూపాయలు ఇస్తుండగా, రేవంత్ రెడ్డి సర్కార్ పన్నెండు వేల రూపాయలు ఇస్తుంది. అంటే ఇక్కడ అదనంగా రెండు వేల రూపాయలు చెల్లిస్తుంది. ఇక్కడ కూడా తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందు పదిహేను వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని ప్రకటించింది. అయితే దానిని మూడు వేల రూపాయలు తగ్గించిందన్న విమర్శలు కూడా విపక్షాల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ ఆంధ్రప్రదేశ్ తో పోల్చుకుంటే తెలంగాణ లో రైతులకు అదనంగా రెండు వేల రూపాయలు రైతు భరోసా నిధులు జమ అవుతుండటంతో ఏపీ కంటే తెలంగాణాయే బెటర్ అన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. అంటే చంద్రబాబు కంటే రేవంత్ రెడ్డి బెటర్ అంటూ కొందరు నెట్టింట కామెంట్స్ పెడుతున్నారు.

# హరీష్ రావుకు పార్టీ బాధ్యతలు

-మొదటిపేజీ తరువాయి

హరీశ్ రావు విషయంలోనూ ఆయన అంత సుముఖంగా లేరని చెబుతున్నారు. కవిత, హరీశ్ రావుల పేర్లు కేటీఆర్ జైలుకు వెళ్లిన తర్వాత పార్టీ కార్యక్రమాలను చేపడితే బాగుంటుందన్న సూచనలను కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తోసిపుచ్చినట్లు చెబుతున్నారు. కేటీఆర్ లేని సమయంలో పార్టీ కార్యక్రమాలను ఎవరు పర్యవేక్షించాలన్న దానిపై తాను నిర్ణయం తీసుకుంటానని కేసీఆర్ నేతలకు చెప్పినట్లు తెలిసింది.కానీ నేతలు చెబుతున్న సమాచారం మేరకు కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగుతారని చెబుతున్నారు. మరొకరికి పార్టీ పగ్గాలు అప్పగించడం కంటే తానే బయటకు వచ్చి పార్టీ కార్యక్రమాలకు పిలుపునివ్వడం మంచిదన్న యోచనలో కేసీఆర్ ఉన్నారని అంటున్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తి కావడంతో తాను ఇకబయటకు రాక తప్పదని కూడా కేసీఆర్ సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. తానే వచ్చి రాష్ట్ర వ్యాప్త పర్యటన చేసి రాష్ట్రంలో వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. కేటీఆర్ అరెస్ట్ అయిన వెంటనే ఎర్రవెల్లి ఫాం హౌస్ నుంచి కేసీఆర్ బయటకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని, రాష్ట్ర వ్యాప్త పర్యటనకు ముందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ వైఫల్యాలను కూడా ఎండగట్టేందుకు ఆయన రెడీ అవుతున్నట్లు గులాబీ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

### రిస్క్ తీసుకుంటున్న కేటీఆర్

ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ ను హైకోర్టు కట్టివేసింది. అరెస్టు నుంచి కల్పించిన రక్షణ కూడా ఎత్తి వేసింది. ఉదయం తీర్పు రాగానే సాయంత్రం అలా కేటీఆర్ కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే ఆయన న్యాయపోరాటం ఆయనకు రిస్క్‌గా మారుతుందని.. ధైర్యంగా



నిలబడి విచారణ ఎదుర్కొంటే ప్రజల నుంచి సానుభూతి అయినా వస్తుందన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో ఉంది. ఇప్పుడు సుప్రీంలోనూ ఊరట లభించకపోతే అన్ని న్యాయపరమైన అవకాశాలను కోల్పోవడంతో పాటు కేసులో ఏదో ఉందని అందుకే ఆయనకు రిలీఫ్ దక్కలేదని ప్రజల్లో ప్రచారం జరిగే అవకాశం ఉంది. ఫార్ములా ఈ రేసు కేసులో ఎలాంటి అవినీతి లేదని కేటీఆర్ గట్టిగా వాదిస్తున్నారు. ఇందులో పస లేదని లొట్టపీసు కేసు అని హైకోర్టు క్వాష్ పిటిషన్ కొట్టివేసిన తర్వాత కూడా వ్యాఖ్యానించారు. అందుకే ఆయన న్యాయపోరాటానికి మొగ్గు చూపారు. ఈ క్రమంలో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే సుప్రీంకోర్టు వరకూ వెళ్లడం ఎందుకని తప్పు చేయనప్పుడు ఎందుకు అలా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. నిజాయితీ పరుడు అయితే నిరూపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎద్దేవా చేస్తోంది. అయితే రాజ్యాంగపరమైన అన్ని అవకాశాలను వినియోగించుకునే హక్కు తనకు ఉందని.. అందుకే సుప్రీంకోర్టుకు పోయామని న్యాయపోరాటం చేస్తున్నామని కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఏసీబీ లేదా ఈడీ ఎలాంటి దూకుడు చర్యలు తీసుకున్నా కేటీఆర్ కు రాజకీయంగా ప్లస్ అవుతుందనే అంచనాలు ఉన్నాయి. అరెస్టులు చేయడం వల్ల రాజకీయంగా ఆయనకు సానుభూతి వస్తుంది తప్ప దాని వల్ల ఉపయోగం ఏమీ ఉండదని ఇప్పటి వరకూ జరిగిన రాజకీయాలతో ఎవరికైనా అర్థం అవుతుందని కాంగ్రెస్ నేతలూ బహిరంగంగానే చెబుతున్నారు. అదే కక్ష సాధింపులు అనే భావన ప్రజలకు రాకుండా న్యాయపరమైన అన్ని అవకాశాలనూ వినియోగించుకున్న తర్వాత అరెస్టు చేస్తే కేటీఆర్ తప్పు చేసినందునే న్యాయవ్యవస్థ రిలీఫ్ ఇవ్వలేదన్న అభిప్రాయం ప్రజల్లోకి వెళ్తుంది. అప్పుడు అరెస్టు చేసినా రియాక్షన్ రాదని అనుకుంటూ ఉండవచ్చు. అందుకే అరెస్టు చేయకుండా కేటీఆర్ కు అన్ని న్యాయపరమైన అవకాశాలను కల్పిస్తున్నారని భావిస్తున్నారు. పిటిషన్ వేయడానికి ఎలాంటి అభ్యంతరాలు లేవు కానీ రాజకీయంగా ఎలాంటి పరిణామాలు వస్తాయన్నదానిపైనే కేటీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే ఏసీబీ సుప్రీంకోర్టులో కేవియట్ వేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఏసీబీ అధికారులు గ్రీన్ కో తో పాటు సబ్సిడరీ కంపెనీల్లో సోదాలు ప్రారంభించారు. ఈ కేసులో ఏ టుగా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్ కు?మార్, ఏ త్రీగా ఉన్న హెచ్ఎండీఏ మాజీ ఉన్నతాధికారి బీఎల్ఎన్ రెడ్డిలకు కూడా ఈడీ నోటీసులు జారీ చేసింది. వారు కూడా విచారణకు హాజరు కాలేదు. తమకు సమయం కావాలని కోరారు. దాంతో వారికీ మరోసారి ఈడీ నోటీసులు జారీ చేసింది. వారిని ప్రశ్నించిన తర్వాతనే కేటీఆర్ ను ప్రశ్నించాలని ఈడీ అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. విచారణలకు అయితే హాజరవుతారు కానీ.. ఏసీబీ కానీ ఈడీ కానీ సుప్రీంకోర్టులో పిటిషన్ తేలే వరకూ చర్యలు తీసుకోకపోవచ్చన్న వాదన వినిపిస్తోంది.


# హైకోర్టులో కేటీఆర్‌కు చుక్కెదురు

**హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు అయ్యింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలూ విన్న న్యాయస్థానం సాయంత్రం 4 గంటలకు తీర్పు వెలువరించింది. ఏసీబీ నమోదు చేసిన కేసు విచారణలో తనతోపాటు న్యాయవాది ఉండాలంటూ కేటీఆర్ కోరడాన్ని కోర్టు ఆక్షేపించింది. కేటీఆర్‌తోపాటు లాయర్ ఉండేందుకు హైకోర్టు నిరాకరించింది. విచారణ సమయంలో కేటీఆర్‌తో లాయర్ కలిసి కూర్చునే అవకాశం లేదని తేల్చి చెప్పింది.

కాగా, సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నప్పుడు న్యాయవాది రాంచందర్‌రావు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేందుకు అంగీకారం తెలిపింది. విచారణ సందర్భంగా విజిబుల్ డిస్టెన్స్ ఉందా? అని న్యాయస్థానం ఏఏజీ రజనీకాంత్ రెడ్డిని ప్రశ్నించగా.. ఉందని ఆయన న్యాయస్థానానికి తెలిపారు. అలాగే విచారణ సమయంలో కేటీఆర్‌ను విండో నుంచి చూసే అవకాశం కూడా ఉందని, న్యాయవాది ఉండేందుకు లైబ్రరీ రూమ్‌లో ఏర్పాట్లు చేసినట్లు కోర్టు దృష్టికి ఏఏజీ తెచ్చారు. దీంతో కేటీఆర్ పక్కన నేరుగా విచారణలో పాల్గొనేందుకు రాంచందర్ రావుకు అనుమతి నిరాకరించింది. రేపు (గురువారం) ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణపై అభ్యంతరాలు ఉంటే మళ్లీ కోర్టుకు రావొచ్చని తెలిపింది.

### కేటీఆర్ పిటిషన్‌పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

ఫార్ములా ఈ కారు రేసు కేసులో ఏసీబీ విచారణకు న్యాయవాదిని అనుమతించాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో బుధవారం వాదనలు జరిగాయి. కేటీఆర్ తరపున లాయర్



వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై తీర్పును సాయంత్రం 4 గంటలకు వెల్లడిస్తామని న్యాయస్థానం తెలిపింది. తీర్పును సాయంత్రానికి వాయిదా వేసింది. విచారణ సందర్భంగా హైకోర్టు పలు కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సమయంలో న్యాయవాది సమక్షంలో విచారణకు అనుమతి ఇవ్వలేదని.. ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆదేశాలు ఇచ్చామన్న విషయాన్ని న్యాయస్థానం ప్రస్తావించింది. ఎంపీ అవినాష్‌రెడ్డి సీబీఐ కేసులో తాము ఇచ్చిన ఆర్డర్ కాపీ చదివారా అని హైకోర్టు ప్రశ్నించింది. న్యాయవాదిని అనుమతించిన పలు సుప్రీం కోర్టు తీర్పులను కేటీఆర్ తరపు న్యాయవాది ప్రస్తావించగా.. న్యాయవాదిని విచారణ సందర్భంలో అనుమతి ఇవ్వని పలు తీర్పులను ఏఏజీ రజనీకాంత్ రెడ్డి ప్రస్తావించారు. ఏసీబీ విచారణ సమయంలో కనిపించేంత దూరంలో న్యాయవాది కనిపించేలా విచారణ గదులు ఉన్నాయా అని ఏఏజీని హైకోర్టు ప్రశ్నించింది. “ఒక రూంలో ఇన్వెస్టిగేషన్.. ఇంకో రూములో అడ్వకేట్ కూర్చుంటే ఏం ప్రాబ్లం.. ఏసీబీలో అలాంటి వసతులు ఉన్నాయా అని ఏఏజీని హైకోర్టు ప్రశ్నించింది. న్యాయవాదికి కేటీఆర్ కనిపించేలా విజిబుల్ డిస్టెన్స్‌కు ఏసీబీలో సౌకర్యం ఉందో లేదో చెప్పాలని ఏఏజీకి హైకోర్టు ఆదేశించింది. దీనిపై సాయంత్రం 4 గంటలకు చెబుతామని కోర్టుకు ఏఏజీ తెలిపింది. విచారణ గదిలోకి నిందితుడితో న్యాయవాదిని కలిసి అనుమతి ఇచ్చే ప్రసక్తే లేదని ధర్మాసనం తేల్చిచెప్పింది. కానీ ఇక్కడ కేటీఆర్ గతంలో మాజీ మంత్రి , ప్రస్తుత ఎమ్మెల్యే కాబట్టి.. న్యాయవాదికి కనిపించేలా విచారణ గదిలో ఏర్పాట్లు ఉన్నాయా అని హైకోర్టు ప్రశ్నించింది. కేటీఆర్‌పై థర్డ్ డిగ్రీ ఉపయోగించరు కదా అని న్యాయస్థానం ప్రశ్నించింది. కేటీఆర్‌పై థర్డ్ డిగ్రీ ఉపయోగించే అవసరం లేనప్పుడు.. ఇన్వెస్ట్‌గేషన్ రూమ్‌లో న్యాయవాది ఉండడం ఎందుకు అని ప్రశ్న వేసింది కోర్టు. ఒక ముగ్గురి న్యాయవాదుల పేర్లు ఇవ్వాలని కేటీఆర్ న్యాయవాదికి చెప్పిన ధర్మాసనం.. వారిలో ఒకరిని విజుబుల్ డిస్టెన్స్ వరకు మాత్రమే అనుమతి ఇస్తామని స్పష్టం చేసింది. అనంతరం తీర్పును ఈరోజు సాయంత్రం 4 గంటలకు హైకోర్టు వాయిదా వేసింది.

## ద్విచక్ర వాహనం ఢీ వ్యక్తి మృతి




**రామాయంపేట,జనవరి08(సూర్య రేఖ)** గుర్తు తెలియని ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన రామాయంపేటలో చోటుచసుకుంది.మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేటలో రైల్వే స్టేషన్ రోడ్డు శివాలయం వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం..కామారెడ్డి జిల్లా రతల రాంరెడ్డి గ్రామానికి చెందిన దండ బోయిన నారాయణ(59),అక్కన్నపేటలో వాచ్ మెన్ గా పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి 7 గంటల సమయంలో రోడ్డు వెంట వెళ్తుండగా ఈ ఘటన జరిగిందని తెలిపారు.మృతుని వెనుక వైపు నుంచి వస్తున్న గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో నారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించిన్నట్లు తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలిపారు.

## కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం..

**సీఎం రేవంత్‌రెడ్డి అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారు..**

**రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి**








**రాజేంద్రనగర్,జనవరి08** ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డిలు అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు నాంపల్లిలోని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై కర్రలతో, కోడిగుడ్లతో దాడి చేయడాన్ని ఖండిస్తూ రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నామోని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో అరాంఘర్ చౌరస్తా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను తగలబెట్టారు.ఈ క్రమంలో రాజేంద్రనగర్, మైలార్ దేవులపల్లి,అత్తాపూర్ పోలీసులు భారతీయ జనతా పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఏ పార్టీ నాయకులైనా ఏమైనా పొరపాటుగా మాట్లాడితే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై దాడి చేయడం దారుణమన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలో ఉన్నామని విర్రవీగుతూ కర్రలతో,కోడిగుడ్లతో వీధి రౌడీల్లా ప్రవర్తించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉంటే తాము కేంద్రంలో అధికారంలో ఉన్నామని ఒక్కసారి గుర్తుంచుకోవాలని అన్నారు.దాడి చేస్తే చూస్తూ ఊరుకోమని,తాము దాడి చేయడం మొదలుపెడితే ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా రోడ్లపై తిరగలేరని హెచ్చరించారు.రాష్ట్ర పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.సాధ్యం కానీ హా మీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.కొమురయ్య,జోగి రవి,అడికె రాజు,జయానంద్ రెడ్డి,యన్.జగన్,ఎస్.విజయ్ కుమార్,ఎస్.వెంకటేష్,జీ.బాబురావు,అడికె జనార్ధన్,మురళీధర్ రెడ్డి,రావుల భాస్కర్,హరికిషన్ జి,సోల్కర్ రెడ్డి,రావుల జగన్,జీ.మోహన్,వెంకట్ రెడ్డి,విజయ్,మనోజ్ తివారి,రాజు నాయక్,జీ.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రధాన అజెండా





**నిరంతరం ప్రజల కోసం పరితపిస్తున్న కాంగ్రెస్..**
**షాది ముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,జనవరి08**కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.షాదీ ముబారక్ 395,కళ్యాణ లక్ష్మి 87,మొత్తం 482 చెక్కులను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని అన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు ఎంతో లబ్ధి చేకూరుస్తాయని వివరించారు.ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.గత పాలకులు ఎవరు ఇంతగా ప్రజల కోసం పనిచేసిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అందరి మన్ననలు పొందుతూ పాలనను కొనసాగిస్తుందని వివరించారు. ప్రతీ ఒక్కరికి ఆపద సమయంలో తమ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందన్నారు. అర్హులైన పేదలందరికీ ఆరుగ్యారెంటీలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన చేపట్టిందన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి పథకం ఒక వరమన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బొమ్మ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, ధనంజయ, ఖలీల్, నాయకులు,సిబ్బంది ఉన్నారు.

# లంగాడి క్రీడాకారులకు శిక్షణ పూర్తి..




**యూనిఫాంలు అందజేసిన రవి బ్రిలియంట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న**




**రాజేంద్రనగర్,జనవరి08** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ వేదికగా జరగబోయే లంగాడీ ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటడం ఖాయమని రవిస్ బ్రిలియంట్ హైస్కూల్ ప్రిన్సిపల్ స్వప్న అన్నారు.లంగాడి పోటీల నేపథ్యంలో ఛాంపియన్షిప్ లో పాల్గొని తెలంగాణ క్రీడా జట్టుకు బ్రిలియంట్ హైస్కూల్ ఆధ్వర్యంలో అందిస్తున్న శిక్షణ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...గత ఐదు రోజులుగా తెలంగాణ క్రీడాకారులకు రవి బ్రిలియంట్ హైస్కూల్ చొరవతో శిక్షణను అందించినట్లు వివరించారు. క్రీడాకారులు తెలంగాణ తరపున బాగా ఆడి విజయం సాధించి తిరిగి రావాలని అన్నారు. అనంతరం లంగాడి ప్రధాన కార్యదర్శి మైలారం ప్రభాకర్ మాట్లాడుతూ...శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు.ఈ నెల 9 నుంచి 12వ తేదీలో విజయవాడలో జరిగే జూనియర్ నేషనల్ లో బాలబాలికల జట్లు మంచి ప్రతిభను కనబరిచి విజయం సాధించి తిరిగి రావాలని ఆకాంక్షించారు. బాలుర జట్టు నుంచి సాయిరాం(కెప్టెన్),సుమిత్, కార్తీక ,హైమద్ (హైదరాబాద్), కిరణ్,అజయ్(నాగర్ కర్నూల్) విఘ్నేష్, శివ, ప్రసాద్, ఇస్మాయిల్,అరవింద్ (రంగారెడ్డి) భరత్, నితీశ్(నల్గొండ), హర్ష(మెదక్),కోచ్ నరసింహ, మనోజ్, బాలికల జట్టు వివరాలు తేజస్విని(కెప్టెన్) ఆకృతి, ఆరాధ్య, జన్నత్, హనీ (హైదరాబాద్),భార్గవి,దివ్య శ్రీ,నందిని,దుర్గ మని, దేవిశ్రీ (రంగారెడ్డి), మహేశ్వరి, శివాని, నందిత (మెదక్), శివాని, నిఖిత(నాగర్ కర్నూల్) కోచ్ – మహేశ్వరి రవీందర్ పాల్గొంటున్నట్లు తెలిపారు.

# నేడు కిస్మత్ పూర్ లో విద్యుత్ సరఫరాల అంతరాయం



**గండిపేట్,జనవరి 08** కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిర్వహణ నిమిత్తం గురువారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. డాన్ బోస్కో విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మీచల్ కాలనీ,వినాయక్ నగర్,డిడికాలనీ,కాళీ మందిర్,ఎన్ ఎఫ్ సి కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ,అభ్యుదయ నగర్, అరుణోదయనగర్, సంధ్యానగర్,జిఆర్ నగర్,మాచాన్ పల్లి ఎంక్లేవ్, ప్రాంతాలలో గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ సరఫరా అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## క్రికెట్ టోర్నమెంట్లో మెదక్ జిల్లా సగరుల ఘనవిజయం




**రామాయంపేట,జనవరి08(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర సగర సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్లో పలు జిల్లాలకు చెందిన సగరులు పాల్గొన్నారు.కాగా యాదాద్రి జిల్లాపై మెదక్ జిల్లా ఘన విజయం సాధించడం జరిగింది.మెదక్ జిల్లా అధ్యక్షులు సందిల సాయిలు సగర ఆధ్వర్యంలో మెదక్ టీం ఆడడం జరిగింది.దాంతో ఘన విజయం సాధించిన మెదక్ జిల్లా టీం గ్రామ అధ్యక్షులు శంకురి సాయికుమార్ సగర పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పర్ రమేష్,వైస్ కెప్టెన్,శంకూరి సుధీర్ కుమార్,మార్క సాయిబాబా,ఉప్పరి ప్రసాద్,ఉప్పరి కళ్యాణ్,ఉప్పరి చంద్రశేఖర్,ఉప్పరి లక్ష్మణ్,ఉప్పరి దీపక్,ఉప్పరి ప్రసాద్,శంకురి భూమేష్, ఉప్పరి భువనేశ్వర్,ఉప్పరి రాజు పాల్గొన్నారు.ఈ క్రికెట్ టీంకు దాతలుగా ముందుకు వచ్చిన వారు చెట్టుకింద సాయిలు సగర,వెంకటాపూర్ సాయిలు,సగర దానం పల్లి కృష్ణారాం సగర,ఉప్పరి నీలయ్య సగర ఉన్నారు.

## చెరువుల ఆక్రమణపై మరోసారి హైడ్రా పంజా

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**



**తుర్కయంజాల్,జనవరి08(సూర్య రేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసబ్ చెరువులోని అక్రమ కట్టడాలను బుధవారం ఎఫ్ టిఎల్ పరిధిని,మాసబ్ చెరువులో మునిగిన ఇండ్లను అదేవిధంగా ఇంజాపూర్ పరిధిలోని గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ స్థలాలను,దీలాన్ ఖాన్ చెరువు పరిసర ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు.ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. మాసబ్ చెరువును కబ్జా చేసిన వారిని కఠిన చర్యలు తీసుకుంటామని,ఎక్కడైతే చెరువులో అక్రమ కట్టడాలను,గుర్తించి ఖచ్చితమైన ఆధారాలు సేకరించి ప్రభుత్వం దగ్గర ఉన్న సర్వే మ్యాప్స్ పరిశీలించి ఇంకా మరిన్ని ఆధారాలతో చెరువును కబ్జా కాకుండా కాపాడుతామని అనన్ఆరు.కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి,హైడ్రా విచారణ అధికారి బాచిరెడ్డి,ఇరిగేషన్ డిఈఈ చెన్నకేశవరెడ్డి,ఏఈఈ వంశీ,బిక్షపతి,బొక్క వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పాక జ్ఞానేశ్వరి**



**కామారెడ్డి,జనవరి08(సూర్య రేఖ)** పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఆమె గుర్తు చేశారు.ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సాయం రూ.5 లక్షలు ఇస్తున్నామన్నారు.ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇండ్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని,లబిద్దారుల ఎంపిక కోసం అధికారులు గ్రామ గ్రామాన తిరుగుతూ సర్వే చేస్తున్నారని ఆమె అన్నారు.సర్వే ఆధారంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆమె అన్నారు.కామారెడ్డి నియోజకవర్గం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నాయకత్వంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుంద ని ఆమె అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరడంతో ఓర్వలేకనే ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆమె అన్నారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి పార్టీ సముచిత న్యాయం చేస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలి..**
**సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి..**



**శివంపేట,జనవరి 08(సూర్యరేఖ)** గ్రామ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని,మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి అన్నారు.పంచాయితీ సిబ్బందికి గత 5,6 నెలల వేతనాలు చెల్లించాలని తమ డిమాండ్లు నేరవేర్చాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, 51వ నెంబర్ జివోను సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరీల వారీగా వేతనాలను పెంచాలని,కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని,బకాయి వేతనాల చెల్లింపులలో జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే అనేక రూపాల్లో ఉద్యమాలు చేసి టోకేన్ సమ్మెకు దిగామని తెలిపారు.ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేని యెడల జనవరి 10వ తేదీ తర్వాత ఎప్పుడైనా నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.గ్రామ శుభ్రతతో పాటు ప్రభుత్వ అనేక పథకాలను గ్రామపంచాయతీ కార్మికులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని,గత 5,6 నెలల నుండి వేతనాలు లేక కుటుంబ పోషణ భారమైందని అన్నారు.వేతనాలు లేక దసరా,దీపావళి పండుగలు జరుపుకోలేని పరిస్థితి ఏర్పడింద ని రాబోయే సంక్రాంతి నాటికైనా పెండింగ్లో వేతనాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి శంకర్ బాలకృష్ణ,వసంత,స్వామి,అశోక్, వీరస్వామి, సిద్ధమ్మ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు





**సీఎం ఆదేశాలతో కదిలిన యంత్రాంగం..**



**ఉప్పల్,జనవరి 08(సూర్యరేఖ)**మహానగర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే నగరంలో అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు.ప్రతి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని అభివృద్ధి చేస్తున్నట్టుగా తెలిపారు. అందులో భాగంగానే ఉప్పల్ నియోజకవర్గానికి రూ.35 కోట్ల నిధులును కేటాయించాలని మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని కోరినట్టుగా గుర్తు చేశారు. వీటన్నింటి పర్యాసంగా బుధవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితరెడ్డితో కలిసి సూర్యనగర్ కాలనీ,లక్ష్మారెడ్డి కాలనీ, సాయిబాబా కాలనీ,సాయిరామ్ కాలనీ, రామంతాపూర్ శ్రీ రమణపురం,టీవీ కాలనీలలో విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు, ఈఈ హరిలాల్,ఏఈ మోనికా,దుబ్బ నర్సింహా రెడ్డి, కందికంటి అశోక్ కుమార్ గౌడ్,సూర్యనగర్ కాలనీ అధ్యక్షులు జెట్ట సుధాకర్,బజారు పాండు,ప్రసాద్, బాకారం లక్ష్మణ్,దేవి రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ,రత్నం,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,శామీర్పేట్ రాకేష్ రెడ్డి,తెల్కల మోహన్ రెడ్డి, డాక్టర్ లింగ రాజు,శ్రీనివాస్,సీతారామరాజు,ప్రొఫెసర్ శ్రీనివాస్, శేఖర్ సింగ్,ద్రావేశ్,రాంబాబు,లక్ష్మి నరసయ్య, పోచయ్య ,ప్రతాప్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,చారి,కంచ మీద శీను,సుబ్బ రెడ్డి,టీవీకాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లూకాస్,చర్చి కాలనీ అధ్యక్షులు పోలిశెట్టి సుధాకర్,శ్రీరమణ పురం అధ్యక్షులు రాములు,బొక్క సురేష్ ,నాగేశ్వర్రావు ,భవాని,సాయిలు, రాఘవేందర్, సందీప్, భాస్కర్,సల్ల ప్రభాకర్ రెడ్డి,సంతోష్, సికే వాసుదేవన్, కనక చారీ,వాసుదేవ్ రెడ్డి,బ్రహ్మం,కవిత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో టిఎస్ టియు సంఘం పాత్ర విలువైనది





**ప్రభుత్వ విద్యారంగంలోని ఉన్నతికి ఉపాధ్యాయులు పాటుపడాలి..**
**టీఎస్ టియు సంఘం - 2025 డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం..**

**హైదరాబాద్,జనవరి 08(సూర్యరేఖ)** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో టిఎస్ టియు (తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్)పాత్ర కీలకమైనదని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు.టీఎస్ టియు సంఘం రూపొందించిన 2025 డైరీ,క్యాలెండర్ ను టీజేఎస్ కార్యాలయంలో ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యారంగంలో నూతన ఆవిష్కరణలు, అభివృద్ధికి ప్రభుత్వ ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని,రాష్ట్ర అభివృద్ధి విద్యారంగ అభివృద్ధి పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన ద్వారా సాధ్యం అవుతుందని అన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు పునరంకితమై కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల,పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల,ఆర్థిక బిల్లుల మందార,డి ఎ,పిఆర్ సి తదితర సమస్యల సాధన కోసం ప్రభుత్వంతో చర్చలు జరపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎస్ టియు రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్లా,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి,సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు అరకల కృష్ణగౌడ్, సంఘ రాష్ట్ర నాయకులు తీనివాసంది అల్లె పరమేశ్వర్, సురేందర్,అప్సార్ అహ్మద్, షబానా మునావర్,జిల్లా నాయకులు ఇక్బాల్, అహ్మదాఖాన్, శ్రీనివాసరెడ్డి, కొమురయ్య, ఫరీద్, హమీద్, కిషోర్,రవి ఎలమదాసరి, వజియోద చంద్రశేఖర్, రహమతుల్లా,పెద్ద ఎత్తున నాయకులు టీజేఎస్ హైద్రాబాద్ జిల్లా అధ్యక్షులు నర్సయ్య, ఆమ్ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిండి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంపీవీ కరోనా అంత ప్రమాదకరం కాదు..

**భయాందోళన చెందాల్సిన అవసరం లేదు..**
**ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సౌశిల్య రాణి**



**ఉప్పల్,జనవరి 08 (సూర్యరేఖ)** మెటానిమో వైరస్ (హెచ్ఎంపీవీ) కరోనా అంత ప్రమాదకరం కాదని ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సౌశిల్య రాణి పేర్కొన్నారు . ఇది సాధారణ ఇన్ ఫ్లూయెంజా మాత్రమేనని అన్నారు.అయితే,త్వరితగతిన వ్యాప్తిచెందే ఇలాంటి వైరస్ల పట్ల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఇది సాధారణ ఇన్ ఫ్లూయెంజా మాత్రమేనని పేర్కొన్నారు.డిసెంబర్,జనవరి నెలల్లో ఫ్లూ వైరస్ వృద్ధి చెందడంతో జ్వరాలు,సీజనల్ వ్యాధులు ఎక్కువగా నమోదవుతాయని తెలిపారు. హెచ్ఎంపీవీ వైరస్ కొత్తది కాదని..దీనిని 2001లోనే సైంటిస్టులు గుర్తించారని చెప్పారు. హెచ్ఎంపీవీ వైరస్ నాలుగు నుంచి ఏడు రోజుల్లో తగ్గిపోతుందని, అనవసర భయాలు వద్దని,ముందు జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాస్కులు వాడటంతో పాటు చేతులు తరచూ శుభ్రం చేసుకోవాలని స్పష్టం చేశారు. హెచ్ఎంపీవీ వైరస్ సోకకుండా చిన్నపిల్లలు వృద్ధులు, అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అనవసరమైన యాంటీబయాటిక్స్ మందులు వాడకుండా,వైద్యుల పర్యవేక్షణలో సింప్రమాటిక్, సపోర్టివ్ ట్రీట్మెంట్ పొందాలన్నారు.సొంత వైద్యం కాకుండా డాక్టర్లను సంప్రదించి,ట్రీట్మెంట్ తీసుకోవాలన్నారు .

## క్రీడల అభివృద్ధికి కృషి చేస్తా..



**శివంపేట,జనవరి 08(సూర్యరేఖ)** క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి అన్నారు.పోతుల బోగుడ గ్రామానికి చెందిన యువతకి వాలీబాల్ కిట్,లైట్స్ అందజేశారు.ఈ సందర్భంగా చింతల కరుణకర్ రెడ్డి మాట్లాడుతూ... క్రీడల వల్ల మానసిక ఉల్లాసం,ఆరోగ్యం మెరుగుపరచుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.తెలంగాణ యువత క్రీడల పట్ల చాలా ఆసక్తికరంగా ఉంటారని వారికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిపల్లి వెంకటేష్,బట్టు రాజు, కుల్ల అనిల్ కుమార్,బొల్లారం వికాస్ ముదిరాజ్,గైనిభైటి బాబుగౌడ్ పాల్గొన్నారు.

## రైతు సదస్సుకు హాజరైన అధికారులు,రైతు సంఘం నాయకులు..



**శివంపేట,జనవరి 08(సూర్యరేఖ)** రాష్ట్రపతి భవన్ నందు జరిగిన రైతు సదస్సుకు జిల్లా నుండి అన్ని మండలాల రైతు నాయకులు జిల్లా సంఘం నాయకులు తరలివెళ్లారు.ఈ సదస్సుకు తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరిరావు,శివంపేట్ మండల అధికారి లావణ్య అసిస్టెంట్ ఏవో దుర్గాప్రసాద్, మెదక్ జిల్లా కమిటీ సభ్యులు, జిల్లాలో మండల రైతులు నాయకులు హాజరయ్యారు. ఈ సదస్సుకు హాజరైన వారిలో తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు పత్రాల యాద గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్,ఉపాధ్యక్షులు మాస్ నూరి,శ్రీశైలం యాదవ్, అంతంగారి వెంకటేశం, ప్రచార కార్యదర్శి మామిడి నర్సారెడ్డి,ముఖ్య సలహాదారులు మిరియాల చంద్రశేఖర్, కార్యదర్శి బోయిని రమేష్ యాదవ్,జిల్లా సభ్యులు ఎం.నారాయణ, కొండ ఎల్లం యాదవ్,పైనం నర్సింలు,పి.బాలేష్,ముద్దుగల నర్సింలు మిగతా రైతు నాయకులు ఉన్నారు.

# వ్యవసాయ,అనుబంధ రంగాలలో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి







**గ్రామీణ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యం..**
**వ్యవసాయ,అనుబంధ రంగాలలో వ్యాపారాత్మక ధోరణిని పెంపొందించేందుకు నాబార్డ్ కృషి..**
**నాబార్డ్,బ్యాంకింగ్ వ్యవస్థలు సబ్సిడీ లోన్లు..**
**నాబార్డ్ డిజిఎం శ్రీకాంత్ జామ్రే**



**మహబూబ్ నగర్,జనవరి 08** 18 నుండి 60 సంవత్సరాలు వయస్సు ఉండి నాణ్యమైన వ్యవసాయ, అనుబంధ రంగాలలో వ్యాపార అవకాశాలు ఉన్నవారికి, శ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు నాబార్డ్, బ్యాంకింగ్ వ్యవస్థలు లోన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ జాంరే అన్నారు.పెద్దమందడి మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాలలో కళాశాల, నాబార్డ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అగ్రి క్లినిక్,అగ్రి బిజినెస్ సెంటర్ పై సన్సైజేషన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామీణ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది అని,అందులో రైతుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలలో వ్యాపారాత్మక ధోరణిని పెంపొందించేందుకు నాబార్డ్ కృషి చేస్తుందని తెలిపారు. బ్యాంకుల ఆర్థిక సహాయంతో రైతాంగం, ఉద్యాన, వ్యవసాయ రంగాలలో ఆసక్తి ఉన్నవారు, నిపుణుల ఎంటర్ప్రెన్యూర్షిప్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అగ్రి క్లినిక్,అగ్రీ బిజినెస్ సెంటర్ పథకం కింద ఇంటర్మీడియట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు 45 రోజుల పాటు శిక్షణ ఇచ్చి,ఒక వ్యక్తికి 20 లక్షల వరకు,అలాగే ఐదుగురు ఉన్న గ్రూప్ కి కోటి రూపాయల వరకు ప్రాజెక్టు కాస్టు ఇవ్వనున్నట్టు తెలిపారు.జనరల్ కేటగిరీకి 30 శాతం మహిళలు ఎస్సీ ఎస్టీలకు 44 శాతం సబ్సిడీ ఉన్నట్లు తెలిపారు.కోవిడ్ తర్వాత ఉద్యానరంగంలో ఎంటర్ప్రీనర్ షిప్ కి చాలా అవకాశాలు ఉన్నాయని ఉద్యాన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. హైడ్రోపోనిక్, విలువల జోడింపు,ఆర్గానిక్ ఫార్మింగ్,తేనె తయారీ, పుట్టగొడుగుల పెంపకం, ఔషధ, సుగంధ ద్రవ్యాల పెంపకంలో వ్యాపార అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సైదయ్య తెలిపారు. అర్హత,వ్యాపార అవకాశాలు ఉన్న ఎంటర్టైన్యూరర్స్ కి బ్యాంకులు లోన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు వనపర్తి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే అన్నారు.నాబార్డ్ అమలు చేస్తున్న పథకాలలో గురించి మహబూబ్ నగర్ క్లస్టర్ డీడీఎంలు షణ్ముఖ చారి, పి.మనోహర్ రెడ్డి, వివరించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధికారులు గోవింద నాయక్,వనపర్తి,నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, గద్వాల్,నారాయణపేట జిల్లాలోని అన్ని బ్యాంకుల రీజినల్ మేనేజర్స్,డిస్టిక్ లీడ్ మేనేజర్స్,బ్రాంచ్ మేనేజర్లు, అంకుర పరిశ్రమల అధికారులు, అగ్రికల్చర్ కాలేజ్, ఫిషరీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ లు,ఎఫ్ఈఓ లు,ప్రొఫెసర్లు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి





**నిజాంపేట,జనవరి8(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ పాతూరి నర్సింలు,ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హాజరై బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే రాంపూర్‌లో గ్రామానికి చెందిన చేపూరి చంద్రయ్య,సౌద బాల్ రాజ్,లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.సౌద బాలరాజు కు ఇద్దరు కుమార్తెలు కాగా వారి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. మునుముందు వారి పిల్లల చదువులకు ఆదు కుంటామన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు అందే కొండల్ రెడ్డి, బాపురెడ్డి,మాజీ ఎంపిటిసి బాల్ రెడ్డి, చింతల స్వామి,కోషన్ మెంబర్ గౌస్,చల్మెటి నాగరాజు, సంగు స్వామి, బాల్ రెడ్డి, రాములు గౌడ్,రంజిత్ గౌడ్,ఆకుల మహేష్, మావురం రాజు, ప్రతాప్,నగేష్,మాధవరెడ్డి, నరేందర్ దుబ్బ రాజా గౌడ్ రెడ్డి శెట్టి రవీందర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## సారధి కళాకారులచే ప్రజలకు అవగాహన కార్యక్రమం.

**నిజాంపేట,జనవరి 08(సూర్యరేఖ)** మండల కేంద్రంలో బుధవారం మెదక్ జిల్లా కలెక్టర్,జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు గ్రామంలో మత్తు పదార్థాలు,రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సారధి కళాకారుల బృందం సభ్యులు పాటల ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామాలలో యువకులు గంజాయి మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని, అట్టి వాటికి దూరంగా ఉండాలన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ పొందిన వారే వాహనాలను నడిపించాలని డ్రైవింగ్ లైసెన్స్ లేని యువకులకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తారన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాల ని హెల్మెట్, సీటు బెల్ట్ ధరించి వాహనాలను నడపాలని,రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు యెల్ల సిద్ధులు, కారంగుల మాధవి,శివోల్ల కృష్ణ,బిట్ల ఎల్లయ్య,సందుర్ల శేఖర్,జింక దేవదాస్,టెక్మాల్ విజయ లక్ష్మి, ఆస. రామారావు,కమ్మరీ నరసయ్య, తుమ్మల ఎల్లయ్య, సర్పయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ కౌన్సిలర్ ఖుర్షీద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు..



**ఉప్పల్,జనవరి 08(సూర్యరేఖ)**మాజీ కౌన్సిలర్ ఖుర్షీద్ ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జలీల్ పాషా మాట్లాడుతూ...రామంతపూర్ కుతుబ్ షాహి మజీద్ అభివృద్ధి కోసం ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు.మజీద్ ప్రాంతంలోని రోడ్లు వేయడానికి శ్రమించిన మాజీ కౌన్సిలర్ ఖుర్షీద్ అని పేర్కొన్నారు. మసీదులో మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేసిన వ్యక్తి అని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డి,శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు సంతోష్,అంజయ్య,చెంచుల్,రఫీక్ బాయ్,రబ్బానీ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ మోహన్ నాయక్..



**నిజాంపేట,జనవరి08(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన ఉషనుల రామయ్య,ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్, బుధవారం వారి కుటుంబానికి పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయంతో పాటు 25 కిలోల బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ రెడ్డి,శ్రీను నాయక్,జైల్ సింగ్ నాయక్,సుభాష్ నాయక్,బాబు నాయక్,మల్లేశం,రాజు,మంగళి రమేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మహాగణపతి హెూమం..



**నిజాంపేట,జనవరి08(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో బుధవారం అయ్యప్ప మాలధారణ స్వాములు 41రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మహా గణపతి హెూమ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అయ్యప్ప స్వాములు మాలలు ధరించి 41 రోజులు పూర్తి చేసుకొని మహా గణపతి హెూమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారన్నారు.గురువారం అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇరుముడి కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఇరుముడి అనంతరం అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి ఇరుముడి శోభాయాత్ర విజయ వంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు భీమయ్య,దేశెట్టి సిద్ధ రాములు,తీగల ఎర్ర గౌడ్,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా గౌడ్,స్వామిగౌడ్, బుర్ర సంతోష్ గౌడ్, రమేష్ గౌడ్,అరవింద్ గౌడ్,వంశీ గౌడ్,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..




**ఉప్పల్,జనవరి 08(సూర్యరేఖ)** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా 33/11 కె.వి బోడుప్పల్ సబ్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చిలుకానగర్ విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆ సమయంలో బాలాజీ హిల్స్, వెస్ట్ బాలాజీ హిల్స్ ఈస్ట్ బాలాజీ హిల్స్,పద్మావతి కాలనీ,నార్త్ బాలాజీ హిల్స్,రాజశేఖర్ కాలనీ,సూర్య హిల్స్, నవోదయ కాలనీ,హేమానగర్,న్యూ హేమా నగర్,కుమ్మరి కుంట,న్యూరామ్ నగర్,మేక్ డోల్ కాలనీ,తిరుమల మెడోస్,రెడ్డికాలనీ,గాయత్రి హిల్స్, సప్తగిరి కాలనీ, మల్లయ్యనగర్ వాసవి నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని కలెక్టర్ గౌతమ్ ను కోరిన బన్నాల ప్రవీణ్



**ఉప్పల్,జనవరి 08(సూర్యరేఖ)** మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయంలో ఎంపీ ఈటల రాజేందర్,కలెక్టర్ గౌతం ఆధ్వర్యంలో బుధవారం దిశా సమావేశం నిర్వహించారు. చిలుకానగర్ డివిజన్ సమస్యలను సమావేశం దృష్టికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ తీసుకువచ్చి పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. చిలుకానగర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో నిర్మించిన టాయిలెట్స్ అసంపూర్ణంగా కాంట్రాక్టర్ వదిలేసాడని వాటిని వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ గౌతమ్ ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కోరారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ద్వారా చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలకు అదనపు తరగతి గదులు నిర్మించాలని కోరిన విజ్ఞప్తిని కూడా వెంటనే మంజూరు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం శిథిలావస్థకు చేరిందని,వర్షాకాలంలో పేషంట్లకు పైకప్పు నుండి వర్షపు నీళ్లు కురవడం, వైద్య సేవలకు అంతరాయం కలుగుతుందని,అరకోర వసతులతో కాలం గడుపుతున్నారని,వెంటనే అక్కడున్న పీహెచ్సీ ని నూతనంగా నిర్మించి 50 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని కోరారు.కలెక్టర్ గౌతమ్ స్పందిస్తూ వెంటనే ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని,అదేవిధంగా చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలకు అదనపు తరగతి గదులకు నిధులు కేటాయించే విషయాన్ని పరిశీలిస్తామని తెలుపుతూ టాయిలెట్స్ ని వెంటనే ఉపయోగంలోకి తెచ్చే విధంగా కాంట్రాక్టర్ కు వెంటనే ఆదేశాలు ఇస్తామని పేర్కొన్నారు.

# వనభోజనాలకు వెళ్లిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు





**నిజాంపేట,జనవరి8(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద వనభోజనాలకి వెళ్ళామని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు అరుణ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ ముఖ్యమన్నారు. అలాగే పురాతన కాలంలో పెద్దలు వనభోజనాలకు వెళ్లే వారిని అట్టి విశిష్టత తెలిపేందుకు విద్యార్థులను వనభోజనాలకు తీసుకెళ్లామన్నారు.ఎల్లమ్మ ఆలయం వద్ద మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు సంతోషంగా వారి ఆనందాన్ని వ్యక్తపరిచారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీనివాస్,శ్రీకాంత్ గౌడ్,ప్రమీల, శ్రీలత,ఇంతియాజ్ భాను, బాల్ లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి





## జిల్లా పోలీస్ గ్రౌండ్ నందు ఘనంగా ప్రారంభమైన డిస్ట్రిక్ట్ పోలీస్ స్పోర్ట్స్ మీట్..

## జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్,జనవరి08(సూర్యరేఖ)** జిల్లా నూతన పోలీస్ గ్రౌండ్ నందు ఘనంగా ప్రారంభమైన డిస్ట్రిక్ట్ పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించినారు. ఈ సందర్భంగా గౌరవ అతిథి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...ఖాకీ బట్టలతో నిత్యం పని ఒత్తిడిలో పరుగులు తీసే పోలీసులు ఆ పనులు పక్కన పెట్టి ఆటలు ఆడేందుకు మైదానంలో దిగారని. డీఎస్పీ, సీఐ, ఎస్ఐ, ఏఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోంగార్డు..ఇలా హోదాలను పక్కన పెట్టి తమ జట్టును గెలిపించుకునేందుకు కలిసికట్టుగా పోరాడాలని పోలీసు సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు.నిత్యం పనిఒత్తిడితో విధులకు హాజరయ్యే పోలీసులకు మానసిక ప్రశాంతత కోసం స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పరితపిస్తున్న పోలీసులకు ఆటల పోటీలు నూతన ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు.క్రీడలు పోలీసులకు ఉపశమనాన్ని కలిగిస్తాయన్నారు. గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గెలుపోటములు ముఖ్యంకాదని,క్రీడా స్ఫూర్తితో ఆడాలని, సహృద్భావ వాతావరణంలో ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యం, ఉల్లాసం, ఉత్సాహానికి క్రీడలు దోహదపడతాయన్నారు.సమాజంలో పోలీసు పాత్ర అనేది అత్యంత కీలకమని,పోలీసు ఉద్యోగం అనేది వత్తిడి,శ్రమతో కూడినదని, వత్తిడిని అధిగమించి ముందుకు వెళ్ళడానికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలు బాగా దోహదం చేస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాగా ఆడాలని,క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని,గెలుపు ఓటములు సహజమని,ప్రతి ఒక్కరూ గెలుపుకోసం ఆడాలని, క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని,జిల్లా పేరును నిలపడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలంటూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.నిత్యం మనిషి జీవితంలో క్రీడలు ఒక భాగంగా ఉండాలని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో నిత్యం సాధన చేస్తూ ఉండడం వలన దైనందిన కార్యక్రమాల్లో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొనవచ్చని అన్నారు.జిల్లాలో మూడవ సారి ఈ స్పోర్ట్స్ మీట్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఘనంగా ఈ ఏర్పాట్లను చేసిన ఆర్మడ్ రిజర్వు అధికారులను అభినందించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచికగా పావురాన్ని గాలిలోకి వదిలారు.పోలీసు అధికారులు, సిబ్బందికి మూడు రోజులపాటు జరగనున్న ఈ స్పోర్ట్స్ మీట్లో కబడ్డీ, వాలీబాల్,100 మీటర్ల పరుగు పందెం,200 మీటర్ల పరుగు పందెం, 4x100 రిలే,,టగ్ ఆఫ్ వార్,డిస్కస్ త్రో, షాట్ పుట్,షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలోని రెండు పోలీస్ సబ్ డివిజన్ల నుండి, ఏ.ఆర్. హెడ్ క్వాటర్ పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ స్పోర్ట్స్ మీట్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనభరిచిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడా పోటీలకు జిల్లా తరపున పంపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్, ఏ.ఆర్ డి.ఎస్పి. రంగ నాయక్,జిల్లా సి.ఐ.లు, ఆర్.ఐ. ఎస్.ఐలు,ఆర్ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులు..




**నిజాంపేట,జనవరి08(సూర్యరేఖ)** నిజాంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1995-96 ఎస్ఎస్ సి బ్యాచ్ చెందిన గజం చంద్రం,ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. అతనితో చదువుకున్న తోటి స్నేహితులు బుధవారం చంద్రం,కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు.తోటి స్నేహితుడు మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు.వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు కొండేరి ప్రభాకర్,వెంకట్ గౌడ్,బాగులు,బాలయ్య, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు..

**శివంపేట మండలం పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి..**




**శివంపేట,జనవరి 08 (సూర్యరేఖ)** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతు రావు పుట్టినరోజు సందర్భంగా శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ వేడుకల్లో తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ రఘుపతి, శివంపేట్ మండల నాయకులు,టీం సివిఆర్ యాత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటి నగర్ లో భూగర్భ డ్రైనేజీ,రోడ్ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన కాలనీ ప్రతినిధులు



**ఉప్పల్,జనవరి 08(సూర్యరేఖ)** హెచ్ఎంటి నగర్ కాలనీలోని పలు వీధుల్లో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి పెద్ద సైజు పైప్ లైన్లతో డ్రైనేజీ నిర్మించాలని కోరుతూ హెచ్ఎంటి నగర్ కాలనీ వెల్ఫేర్ సభ్యులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డికి నాచారం కార్పొరేటర్ శాంతిసాజన్ శేఖర్ సమక్షంలో వినతి పత్రం అందజేశారు.అలాగే హెచ్ఎంటి కాలనీలోని కొన్ని వీధుల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ సభ్యులు కోటేశ్వరరావు, కిరణ్,సతీష్,రాజిరెడ్డి,నర్సింగరావు, ఆంజనేయులు,బాల్ రెడ్డి,రామరాజు, నిర్మలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామంతపూర్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం..



**ఉప్పల్,జనవరి 08(సూర్యరేఖ)** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 9వ తేదీ గురువారం 11 కెవి రామ్ రెడ్డినగర్, లక్ష్మీనారాయణ నగర్ కాలనీ ఫీడర్ ల పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ బగాయత్ ఏఈ బి.కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆ సమయంలో బాలకృష్ణ నగర్,కెసిఆర్ నగర్,సాయికృష్ణనగర్,శ్రీ రామకాలనీ, వెంకట సాయినగర్,కేటీఆర్ నగర్,భరత్ నగర్ రోడ్ నెంబర్ 10,శ్రీనగర్ కాలనీ,టీవీ కాలనీ,గాంధీనగర్, నేతాజీ నగర్,అరవింద్ నగర్,శ్రీ రమణపురం,చర్చి కాలనీ, శ్రీరామకాలనీ,కేటీఆర్ కాలనీ,జనప్రియ అపార్ట్మెంట్స్,జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి..



**కాసర్ల గోదావరి స్వామి.**

**కామారెడ్డి,జనవరి 08(సూర్యరేఖ)** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని 12,35 వ వార్డుల కౌన్సిలర్లు కాసర్ల గోదావరి స్వామి, పోలీసు కృష్ణాజి రావు,బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కాసర్ల రవీందర్,ఆర్య క్షత్రియ సంఘం నాయకులు పెద్దోళ్ల శశిధర్ రావు అన్నారు. బుధవారం కాసర్ల రాజయ్య స్మార కార్తం నిర్వహించిన వింటర్ గ్రీన్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిలు గా విచ్చేసి మాట్లాడారు. పర్యావరణానికి ఇబ్బంది కలుగకుండా తమవంతుగా నీరు,విద్యుత పొదుపు చేయాల ని సూచించారు.ప్రజలు అందరూ పర్యావరణాన్ని రక్షించు కోవాలని, అప్పుడే మానవాళికి ఆక్సిజన్ అందుతుందని వారు అన్నారు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పెంచాలని అన్నారు. ఆర్య క్షత్రియ సంఘం నాయకులు పెద్దోళ్ల శశిధర్ రావు మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంటిముందు మొక్కలను నాటాలని ఆయన అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి కలిగించడమే కాకుండా ఆరోగ్యాన్ని కాపాడతాయని,ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొనాలని ఆయన తెలిపారు. ఆటల లో గెలుపు ఓటములు సహజమని వాటిని సమానంగా అందరూ క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలని తెలిపారు. మొదటి విజేతలుగా నిలిచిన రామకృష్ణ కృష్ణ టీంకి ద్వితీయ బహుమతి పొందిన సుభాష్ గౌడ్ సంతోష్ రావుల టీంకి బహుమతులు అందజేసి ప్రతి ఒక్కరికి మెమొంటోల్లు అంద జేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు అయిన కాసర్ల స్వామి కృష్ణాజి రావు, శశిధర్ రావు,కాసర్ల రవీందర్, ఎన్నారై నరేష్, గంగయ్య, శ్రీకాంత్ గౌడ్ లకు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో రాఘవేందర్, సంతోష్ కుమార్, గోపాల్ రావు, మహేష్ గౌడ్, జనార్ధన్, కృష్ణారావు, ప్రవీణ్, స్వామి, విష్ణు వర్ధన్, సుభాష్ గౌడ్, సంతోష్ రావు, నరేష్ రెడ్డి,అర్జున్, పార్థసారథి, రాజశేఖర్, కృష్ణ, కర్రావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన ఆర్పిఎల్ సంబరాలు





**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి చేతుల మీదుగా జెర్సీ ఆవిష్కరణ..**

**సీఐ వెంకటరాజా గౌడ్ చేతుల మీదుగా పోటీలు ప్రారంభం..**

**రామాయంపేట,జనవరి 08(సూర్యరేఖ)** ప్రతి సంవత్సరం అట్టహాసంగా జరిగే రామాయంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. జొన్నల బాలు స్పాన్సర్ చేస్తున్న ఈ పోటీలు మంగళవారం రాత్రి సిద్దిపేట చౌరస్తాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా జెర్సీ,కప్పును ఆవిష్కరించారు.

ప్రత్యేక విద్యుత్ దీపాల వెలుగులో,బాణాసంచా శబ్దాల మధ్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ...కళాశాల మైదానం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. బుధవారం రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్ చేతుల మీదుగా ఆర్పీఎల్ క్రీడా పోటీలు ప్రారంభించారు. స్నేహపూర్వక వాతావరణంలో ఆటలు ఆడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, నిర్వాహకులు బసన్నపల్లి మల్లేశం,ఉమా మహేష్,ఆర్కే మల్లేశం, సుభాష్ రాథోడ్, సంతోష్,ఆర్పిఎల్ టీంల ఓనర్స్ పుట్టి రాజు, రాంకీ, రాజేష్, విక్కీ,డాక్టర్ సతీష్,సృజన్, జమ్మూ,దోమకొండ శ్రీను, అలీం, ఏలీయా,సందీప్ రెడ్డి, సుజిత్ రెడ్డి,రోహిత్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లో సమస్యల పరిష్కారానికి కృషి





**తోకల శ్రీనివాస్ రెడ్డి దృష్టికి పలు సమస్యలు..**

**పరిష్కరించాలని అధికారులకు ఆదేశం..**

**బృందావన్ కాలనీలో పర్యటించిన తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జనవరి08** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో జలమండలి మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రధానంగా తాగునీరు,వీధి దీపాలు,రోడ్లు వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ మేరకు స్పందించిన ఆయన సత్వరమే పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి ఆదేశించారు.అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నామని అన్నారు.చేపట్టిన పనులకు నాణ్యతను తప్పనిసరి చేశామన్నారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు న్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటానన్నారు. ఇప్పటికే డివిజన్‌లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేశామని, మరిన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,తాగునీటి పైపులైన్ పనులను చేపట్టనున్నామని పేర్కొన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాని కి నిరంతరం కృషి చేస్తానని తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఎక్కడ నాణ్యత కొరవడిన చర్యలు చేపడుతున్నా మని అన్నారు.కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో




జి.పాండు యాదవ్, రావుల భాస్కర్,రవి, శివరాజ్,దామాజీ మల్లికార్జున్, మంజునాథ్, మల్లేష్, దత్తు, శ్రీనివాస్, సూర్యకాంత్, రమేష్,తలారి చిన్న,ఎల్వి రెడ్డి,అనిల్,శంకర్ రెడ్డి,జయదేవ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## బ్లాక్ స్థాయి యువజనోత్సవాలలో ప్రతిభ కనబరిచిన ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు..



**ఉప్పల్,జనవరి 08(సూర్యరేఖ)** ఉప్పల్ జిహెచ్ఎంసి స్టేడియంలో జరిగిన బ్లాక్ స్థాయి యువజనోత్సవాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ విద్యార్థులు పలు పోటీలలో గెలుపొంది బహుమతులు సాధించారు.బాలికల పరుగు పందెంలో కె ప్రియదర్శిని,మొదటి బహుమతి,పి. ప్రనూష ద్వితీయ బహుమతి సాధించగా..బాలుర పరుగుపందెంలో బి.సాయికుమార్,ఎం.రమేష్ బహుమతులు పొందారు.బాలికల కబడ్డీలో ద్వితీయ బహుమతి సాధించగా,బాలుర బ్యాడ్మింటన్ లో ఎం.మోషిన్ తృతీయ బహుమతి పొందారు.విజేతలకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యువజనాధికారి ఐజయ్య బహుమతులు అందించగా,కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.విజయకుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఎ.రవి ప్రసాద్, క్రీడా సమన్వయ కర్త డా.జి.తిరుపతయ్య,ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్,డా.ఎన్ రాజశ్రీ,అకడమిక్ కో -ఆర్డినేటర్ గీత తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఈ నెల 11,12వ తేదీల్లో పలు ప్రాంతాలలో నీటి సరఫరా బంద్..



**రాజేంద్రనగర్,జనవరి 08** జలమండలి పరిధిలోని హిమాయత్ సాగర్ రిజర్వాయర్ ఫోర్ బే,మిరాలం ఫిల్టర్ బెడ్స్ సెట్టింగ్ ట్యాంకులు,ఇన్‌లెట్ ఛానళ్లను శుభ్రం చేయనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం కలగనుంది.ఈ నెల 11 (శనివారం)న ఉదయం ఆరు గంటల నుంచి మరుసటి రోజు ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు ఈ క్లీనింగ్ పనులు నిర్వహించనున్నారు.24 గంటల పాటు పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో పూర్తిగా,మరికొన్ని ప్రాంతాల్లో పాక్షికంగా అంతరాయం ఏర్పడనుందని అధికారులు పేర్కొన్నారు.హసన్‌నగర్,కిషన్‌బాగ్, దూద్‌బౌలి,మిస్రిగంజ్, పత్తర్ గట్టి,దారుల్ షిఫా, మొఘల్‌పురా,జహనుమా,చందులాల్ బరాదరి, ఫలక్‌నుమా, జంగంమెట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని,ఈ ప్రాంతాల వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు కోరారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి..



**రామయంపేట,జనవరి08(సూర్యరేఖ)**మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ శివారులో రైలు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందారు.రైల్వే పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం..కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బాగిర్తి పల్లి గ్రామానికి చెందిన రంగయ్య పెద్ద నరసింహులు అనే వ్యక్తి గత రాత్రి రైలు ఢీకొని రైలు పట్టాల పక్కన పడి మృతి చెందారు.ఉదయం మృతదేహాన్ని గమనించిన స్థానికులు రైల్వే అధికారులకు సమాచారం అందించారు.ఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు.ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు..

**చలో హైదరాబాద్..కార్యక్రమం విజయవంతం చేయాలి..**

**ఎమ్మార్పీఎస్ నాయకులు..**



**రామయంపేట,జనవరి 08(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎస్సీ ఎస్టి రిజర్వేషన్లకు ఉప వర్గీకరణ రాష్ట్రాలు చేయొచ్చని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డప్పులు - వెయ్యి గొంతులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఉమ్మడి రామాయంపేట,నిజాంపేట మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీలలో ఉన్న 59 మాదిగ ఉప కులాల నాయకులు హైదరాబాదులో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పాతూరి రాజు,రాష్ట్ర ఉపాధ్యక్షులు మసాయిపేట యాదగిరి,ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు మల్యాల కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# మల్ రెడ్డి బాల్ రెడ్డి జ్ఞాపకార్థం



**పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ**

**తుర్కయంజాల్,జనవరి08(సూర్య రేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూర్ లో మల్ రెడ్డి బాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా ప్రత్యేక కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,మల్ రెడ్డి యాది రెడ్డి,తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి,తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి,అనురాధ రామ్ రెడ్డి,తమ కుటుంబ సమేతంగా తొర్రూరు గ్రామంలోని స్మృతి ఘాట్‌ను సందర్శించి మల్ రెడ్డి బాల్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ చేయడం జరిగింది. వార్షిక కార్యక్రమంలో భాగంగా,తుర్కయాంజాల్ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల కృషిని గౌరవిస్తూ వారికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.మల్ రెడ్డి రంగారెడ్డి,పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రశంసించారు. అంకితభావంతోనే గ్రామాలు,పట్టణాలు పరిశుభ్రంగా ఉన్నాయని శ్రమ వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉండగలుగుతున్నా రని,మీకు ఎల్లప్పుడూ మద్దతు అందించడానికి సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. అలాగే స్వచ్ఛతలో వారి పాత్రను గుర్తుచేసి, గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల కృషి కీలకమని అన్నారు. ప్రజలు మరింత ఆరోగ్యం గా జీవించేందుకు వీరు చేస్తున్న సేవలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్, తుర్కయంజాల్ వైస్ చైర్ పర్సన్ గుండ్ల పల్లి హరిత ధనరాజ్ గౌడ్,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్,కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య,మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,మేతరి అనురాధ దర్శన్,నక్క శివలింగం గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నిరసనలో పాల్గొన్న నాయకులకు బెయిల్ మంజూరు..





**రాజేంద్రనగర్,జనవరి08** కాంగ్రెస్ పార్టీ వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భిధురిని తక్షణమే బిజెపి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు నిరసనగా బుధవారం శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొండకళ్ల నాగేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు నికేష్,అసెంబ్లీ అధ్యక్షులు సికిందర్ రెడ్డిల,ఉపాధ్యక్షులు చందు యాదవ్,భాస్కర్, సాయి,గోపాలకృష్ణలను అరెస్టు చేసి ఆబిడ్స్ పిఎస్ లో ఉంచగా వారికి నాంపల్లి కోర్టులో బుధవారం సాయంత్రం బెయిల్ మంజూరైంది.అరెస్ట్ అయిన నాయకులను ప్రత్యేకంగా వారికి అన్ని విధాలుగా తోడుంటూ ప్రోత్సహించి వారికి లీగల్ సెల్ టీంతో బెయిల్ మంజూరు అయ్యేలా తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి చేశారు.ఈ మేరకు సహకరించిన రాజ్యసభ మెంబర్ అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్సీ వెంకట్ బల్మూరు,అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి,ప్లానింగ్ కమిషన్ స్టేట్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి,వాకిటి శ్రీహరి,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్,తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్,ఉపాధ్యక్షులు ఆంక్ష రెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మల్ రెడ్డి బాల్ రెడ్డి జ్ఞాపకార్థం




**పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ**

**తుర్కయంజాల్,జనవరి08(సూర్య రేఖ)**తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూర్ లో మల్ రెడ్డి బాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా ప్రత్యేక కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,మల్ రెడ్డి యాది రెడ్డి,తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి,అనురాధ రామ్ రెడ్డి,తమ కుటుంబ సమేతంగా తొర్రూరు గ్రామంలోని స్మృతి ఘాట్‌ను సందర్శించి మల్ రెడ్డి బాల్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ చేయడం జరిగింది.వార్షిక కార్యక్రమంలో భాగంగా, తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల కృషిని గౌరవిస్తూ వారికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. మల్ రెడ్డి రంగారెడ్డి, పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రశంసించారు. అంకితభావంతోనే గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉన్నాయని శ్రమ వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉండగలుగుతున్నారని,మీకు ఎల్లప్పుడూ మద్దతు అందించ డానికి సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. అలాగే స్వచ్ఛతలో వారి పాత్రను గుర్తుచేసి,గ్రామాలు,పట్టణాల అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల కృషి కీలకమని అన్నారు. ప్రజలు మరింత ఆరోగ్యంగా జీవించేందుకు వీరు చేస్తున్న సేవలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్, తుర్కయంజాల్ వైస్ చైర్ పర్సన్ గుండ్ల పల్లి హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్,కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,మేతరి అనురాధ దర్శన్,నక్క శివలింగం గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరెల్లి గ్రామంలోని శ్రీ కృష్ణ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు వీధి దీపాలు వేయాలి



**బీఎస్పీ అసెంబ్లీ మాజీ అధ్యక్షులు గ్యార మల్లేష్**

**తుర్కయంజాల్,జనవరి08(సూర్య రేఖ)** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని గౌరెల్లి శ్రీ కృష్ణ నగర్ కాలనీ 1998 లో వెంచర్ ఏర్పాటు చేశారు.ఓఆర్ఆర్ కు కిలోమీటర్ దూరంలో ఉండి కూడా అభివృద్ధికి నోచుకోలేదని ఇబ్రహీం పట్నం బీఎస్పీ అసెంబ్లీ మాజీ అధ్యక్షులు గ్యార మల్లేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు ఆ వెంచర్ వేసి 30 సంవత్సరాలు దగ్గరకు వస్తున్నా కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్లు,కాలనీ వాసులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.కావున పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ ఛైర్మన్ పండుగుల జయశ్రీ రాజుకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ మండల మాజీ అధ్యక్షులు చిత్రం కృష్ణ,కాంగ్రెస్ నాయకులు చెంచల ధన్ రాజ్,చెంచల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం విశ్వవిద్యాలయం బీసీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

### జాతీయ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ విద్యావిభాగం..




**రాజేంద్రనగర్,జనవరి08** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఏ.జానయ్యకు జాతీయ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ విద్యావిభాగం సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం విశ్వవిద్యాలయ అధికారుల నియామకంలో ఎస్సీలకు రెండు పోస్టులు ఇవ్వాలని కోరారు.ఈ మేరకు ఆయన నియామకంలో ఎస్సీలకు రెండు పోస్టులు వచ్చేలా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్సీఆర్పీ జాతీయ అధ్యక్షుడు దళితరత్న రాజు ఉస్తాద్,జాతీయ విద్యా విభాగం జాతీయ అధ్యక్షుడు దళిత రత్న పచ్చి శ్రీనివాస్,జాతీయ ప్రధాన కార్యదర్శి దళిత రత్న డాక్టర్ వేము వందనం,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి,దళిత రత్న ఎం.సాయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అనీమియా ముక్తుభారత్ కార్యక్రమం..




**రాజేంద్రనగర్,జనవరి08** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని అత్తాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో అనిమీయ ముక్తుభారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు త్రిశక్తి శాఖ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు కే.ప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వివేకానంద జయంతిని పురస్కరించుకొని అత్తాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుకుంటున్న 8,9,10 వ తరగతిలో విద్యార్థినులకు అనిమియా ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పిల్లలకు పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి విద్యార్థికి నువ్వుల ఉండలు అందజేశారు.కాగా సుమారు 30 మంది విద్యార్థులకు రక్తహీనత ఉన్నట్లు కనుక్కున్నారు. వారికి ఐరన్ టాబ్లెట్లు,విటమిన్ టాబ్లెట్ త్రిశక్తి శాఖ వారు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి,కోశాధికారి వి.శ్రీధర్,తెలంగాణ ప్రాంత ఎన్విరాన్మెంటల్ కన్వీనర్ డాక్టర్ రఘు,సతీష్ కుమార్,రాథోడ్,మోటివేషనల్ స్పీకర్ శ్రీధర్,పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం రజియా బేగం,బయాలజీ టీచర్ రోజా,రాణి,తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో వృద్ధురాలు ఆత్మహత్య



**రామాయంపేట,జనవరి08(సూర్య రేఖ)** జీవితంపై విరక్తితో వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రామాయంపేట పోలీసుస్టేషన్ పరిధిలోచోటుచేసుకుంది.ఎస్సై బాలరాజ్ తెలిపిన వివరాల ప్రకారం..మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన నక్కని ఏల్లవ్వ(60),చిన్నపోచయ్య భార్యభర్తలు.ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు.కుటుంబ సభ్యులు బంధువులు,స్నేహితుల ఇళ్లల్లో వెతికారు.గ్రామ ఉరచెరువులో పెద్ద తూము వద్ద ఏల్లవ్వ మృతి చెందినట్లు గుర్తించారు.ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.మృతురాలు ఒంటరి తనం వలన జీవితంపై విరక్తి చెంది తనంతతట తాను చెరువులో దూకి చనిపోయిందని పోలీసులు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ అరాచకాలకు రోజులు దగ్గరపడ్డాయి..

### ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ రౌడీ జానీ ఎండగడతాం..

### అంజన్ కుమార్ గౌడ్




**గండిపేట్,జనవరి08** కాంగ్రెస్ అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని తెలంగాణ రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు అంజన్ కుమార్ గౌడ్ అన్నారు.ప్రజలు బిజెపి పాలనను కోరుకుంటున్నారని అది ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు.బుధవారం నార్సింగి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు చిలుకూరి బీరప్ప బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొండ మహేష్ యాదవ్ లతో కలిసి బిజెపి ఆఫీస్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని నిరసిస్తూ నార్సింగి మున్సిపాలిటీలోని మంచిరేవుల ప్రధాన చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా రాస్తారోకో నిర్వహించారు.అనంతరం అంజన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజలు కాంగ్రెస్ను నమ్మే పరిస్థితులు లేవని అన్నారు.ఏడాది కాలంలోనే కాంగ్రెస్ బుద్ధేంటో అర్థమైందని అన్నారు.అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నాయకులకు కండ్లు నెత్తికెక్కాయని మండిపడ్డారు. ఇదే తరహాలో పాలను సాగిస్తే కాంగ్రెస్ నాయకులు ఎదురుదెబ్బ తినక తప్పదని అన్నారు.ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్కు గట్టి బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ,రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ ఇందిర,సీనియర్ నాయకులు దొరల కృష్ణ,రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మండే నాగేష్,నెల్లిపల్లి బుచ్చిరెడ్డి,రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఆలూరి జైపాల్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ భోగి గణేష్,నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి,ప్రశాంత్ నాయక్,నార్సింగ్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గోవింద్ గారి శివరాజ్,నరసయ్య చారి,శ్రీనివాస్ రెడ్డి,నార్సింగి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు నాగేష్,అరవింద్ బ్రహ్మచారి,చెన్నయ్య,కృష్ణ,నరేష్,అనిత తదితరులు పాల్గొన్నారు.




## ఆ సన్నివేశాలు తొలగించండి.. కోర్టును ఆశ్రయించిన నటి రమ్య


అభిమన్యు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది కన్నడ భామ రమ్య ఈ మాజీ మైసూరు ఎంపీ తాజాగా కోర్టును ఆశ్రయించింది. 2023లో రిలీజైన కన్నడ కామెడీ డ్రామా  రమ్య కామియో రోల్‌లో మెరిసింది. అయితే తన అనుమతి లేకుండా ఈ సినిమాలో ఉపయోగించిన సీన్లను తొలగించాలని నిర్మాతలను కోరుతూ బెంగళూరులోని కమర్షియల్ కోర్టు కాంప్లెక్స్‌ను ఆశ్రయించింది. ట్రైలర్‌తోపాటు సినిమాలోని పుటేజీలో కొన్ని సన్నివేశాలను తన ప్రమేయం లేకుండా వాడారని రమ్య ఫిర్యాదులో పేర్కొన్నది. నిర్మాతలు అనుమతి లేకుండా వాడిన తన వీడియోలను తొలగించడమే కాకుండా.. తనకు కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ విషయమై నిర్మాతలకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన తన సీన్లు తొలగించడం, ఎలాంటి యాక్షన్ తీసుకోవడం కానీ చేయలేదని రమ్య  ఆరోపించింది. సినిమాలోని తన సన్నివేశాలను తొలగిస్తే కేసును వెనక్కి తీసుకుంటానని కూడా రమ్య చెప్పినట్టు ఇండస్ట్రీ సర్కిల్ టాక్.

# ఆ సన్నివేశాలు తొలగించండి

## కోర్టును ఆశ్రయించిన నటి రమ్య

అభిమన్యు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది కన్నడ భామ రమ్య ఈ మాజీ మైసూరు ఎంపీ తాజాగా కోర్టును ఆశ్రయించింది. 2023లో రిలీజైన కన్నడ కామెడీ డ్రామా  రమ్య కామియో రోల్‌లో మెరిసింది. అయితే తన అనుమతి లేకుండా ఈ సినిమాలో ఉపయోగించిన సీన్లను తొలగించాలని నిర్మాతలను కోరుతూ బెంగళూరులోని కమర్షియల్ కోర్టు కాంప్లెక్స్‌ను ఆశ్రయించింది. ట్రైలర్‌తోపాటు సినిమాలోని పుటేజీలో కొన్ని సన్నివేశాలను తన ప్రమేయం లేకుండా వాడారని రమ్య ఫిర్యాదులో పేర్కొన్నది. నిర్మాతలు అనుమతి లేకుండా వాడిన తన వీడియోలను తొలగించడమే కాకుండా.. తనకు కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ విషయమై నిర్మాతలకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన తన సీన్లు తొలగించడం, ఎలాంటి యాక్షన్ తీసుకోవడం కానీ చేయలేదని రమ్య ఆరోపించింది. సినిమాలోని తన సన్నివేశాలను తొలగిస్తే కేసును వెనక్కి తీసుకుంటానని కూడా రమ్య చెప్పినట్టు ఇండస్ట్రీ సర్కిల్ టాక్. మరి రమ్య వ్యవహారంపై నిర్మాతలు ఎలా స్పందిస్తారనేది తెలియాల్సి ఉంది.



# శర్వానంద్ కోసం నందమూరి, కొణిదెల హీరోలు

హిట్టు ఫ్లాప్‌లు సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు టాలీవుడ్ నటుడు శర్వానంద్. గతేడాది మనమే అంటూ వచ్చి విజయాన్ని అందుకున్నాడు. అయితే ఈ నటుడు ప్రధాన పాత్రలో వస్తున్న తాజా ప్రాజెక్ట్ శర్వా 37. 'సామజవరగమన' దర్శకుడు రామ్ అబ్బరాజు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. వారిలో ఒకరు సంయుక్త కాగా మరొకరు యంగ్ బ్యూటీ సాక్షి వైద్య. ఇప్పటికే ఈ సినిమా నుంచి శర్వానంద్ తో పాటు సాక్షి వైద్య ఫస్ట్ లుక్స్ రిలీజ్ అయ్యాయి. తాజాగా ఈ మూవీ నుంచి టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ టైటిల్ లాంచ్ కోసం నందమూరి హీరోతో పాటు కొణిదెల హీరో ముఖ్య అతిథులుగా రానున్నట్లు చిత్రబృందం తెలిపింది. అయితే వారేవరు అనేది తెలియాలంటే జనవరి 14 వరకు వెయిట్ చేయాల్సిందే. ఈ మూవీకి 'నారీ నారీ నడుమ మురారి' అనే టైటిల్ ఫిక్స్ అయినట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. గతంలో ఇదే పేరుతో బాలయ్య ఓ సినిమా చేశారు. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర ఈ సినిమాను నిర్మిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు.



# బెల్లంకొండ శ్రీనివాస్ సాహస గాథ

టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ యంగ్ యాక్టర్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి %దీూూ%12. లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ మిస్టిక్ థ్రిల్లర్‌గా వస్తుంది. ఇటీవలే బెల్లంకొండ కొండపైన అటవీ ప్రాంతంలో గాలులు, మంటల మధ్య రైడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న లుక్ ఒకటి విడుదల చేయగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజాగా టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోనువ విడుదల చేశారు. కొండలు, అటవీ ప్రాంతం విజువల్స్‌తో మొదలైంది ట్రైలర్. ఓ వైపు ఆలయంపై ఇంధనం చల్లుతున్న సన్నివేశాలు, గర్జిస్తున్న సింహం.. మరోవైపు బెల్లంకొండ బైక్‌పై వాటిని నియంత్రించేందుకు వస్తున్న విజువల్స్‌తో గూస్‌బంప్స్ తెప్పించేలా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. దైవత్వంలో పాతుకుపోయిన, సాహసంతో కూడిన కథ అంటూ విడుదల చేసిన వీడియో నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతం, బ్యాక్ గ్రౌండ్ మెయిన్ హైలెట్‌గా నిలువబోతున్నట్టు విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి.ఈ మూవీలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా..ఇప్పటికే లాంచ్ చేసిన సంయుక్తా మీనన్ స్టైలిష్, ట్రెండీ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. సంయుక్తా మీనన్ ఇందులో సమీర పాత్రలో నటిస్తోంది. ఈ మూవీకి దాశరథి శివేంద్ర సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,